


# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 266 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల శనివారం 30 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 266 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA SAT 30 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డులు లేకుండా చేస్తాం

- గుంటూరు, విశాఖలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఉన్నాయన్న నారాయణ
- 107 మున్సిపాలిటీల్లో ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడి
- వైసీపీ ప్రభుత్వం 150 లక్షల చెత్తను వదిలిపోయిందని విమర్శ

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను డంపింగ్ యార్డులు లేని పట్టణాలుగా మార్చేందుకు యత్నిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ చెప్పారు. ప్రస్తుతం గుంటూరు, విశాఖలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఉన్నాయని తెలిపారు. మరో ఆరు ప్లాంట్లను నెలకొల్పబోతున్నామని వెల్లడించారు. ఈలోగానే 107 మున్సిపాలిటీల్లో ఉత్పత్తి

- మిగతా 2లో



## ర్ణాటకలో రాజ్యసభ ఎన్నికలు... రాహుల్ గాంధీతో షర్మిల భేటీ



- భేటీలో షర్మిల భర్త అనిల్ కుమార్, కేసీ వేణుగోపాల్
- కర్ణాటక నుంచి రాజ్యసభ సీటు కోరుతున్నట్లు కథనాలు
- వైఎస్ఆర్టీపీని విలీనం చేసిన సమయంలో రాజ్యసభ హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్ఠానం

- మిగతా 2లో

## జగన్ పీఏకి అన్ని కోట్లు ఎలా వచ్చాయి?

- లిక్కర్ కుంభకోణంలో వైసీపీ నేతలు దోచుకున్నారన్న పట్టాభి
- అన్ని వేళ్లు తాడేపల్లి ప్యాలస్ వైపే చూపిస్తున్నాయని వ్యాఖ్య
- జగన్ పీఏకు మూడు రాష్ట్రాల్లో ఆస్తులు ఉన్నాయని ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:వైసీపీ నేతలపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్, టీడీపీ నేత పట్టాభి తీవ్ర విమర్శలు గుప్పించారు. లిక్కర్ కుంభకోణంలో వైసీపీ నేతలు కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. ఈ స్కామ్ లో వేళ్లన్నీ తాడేపల్లి ప్యాలస్ వైపు చూపిస్తున్నాయని చెప్పారు. గొడ్డలి పార్టీకి కూడా పీ4 పథకం ఉందని... అదేంటంటే 'పవర్, ప్రాపర్టీ, పైసా, పార్టనర్ షిప్' అని అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని దోచుకోవడమే గొడ్డలి పార్టీ పీ4 పథకం అని చెప్పారు.

- మిగతా 2లో



## హైదరాబాద్‌లో కోట్ల రూపాయల భూకబ్జాకు యత్నం..

### పరారీలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే: డీసీపీ



- నకిలీ పత్రాలతో గండిపేటలోని భూమి కబ్జాకు యత్నం
- ముగ్గురిని అరెస్టు చేసినట్లు వెల్లడించిన డీసీపీ
- మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు, బొల్లా రమేశ్ పరారీలో ఉన్నట్లు వెల్లడి
- తహసీల్దారు ఫిర్యాదుతో విషయం వెలుగు చూసిందన్న డీసీపీ

- మిగతా 2లో

# యువతను ఇలా నిరాశపరచకూడదు

### నీట్ లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్య

- పేపర్ లీక్‌తో యువత తీవ్రమానసిక క్షోభ అనుభవిస్తోందన్న సుప్రీంకోర్టు
- పేపర్ లీకేజీ వ్యవహారంలో అఫిడవిట్ దాఖలు చేసిన ఎన్టీఏ
- అన్ని పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఎన్నో ఆశలతో 'నీట్' పరీక్ష రాసిన యువతను ఇలా నిరాశపరచకూడదని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో జరిగిన లీక్‌ల నుంచి గుణపాఠం నేర్చుకోలేదంటూ గతవారం కేంద్ర సంస్థ ఎన్టీఏపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తాజాగా, నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడం వల్ల యువత తీవ్రమైన మానసిక క్షోభను అనుభవిస్తోందని వ్యాఖ్యానించింది.

**అఫిడవిట్ దాఖలు చేసిన ఎన్టీఏ**

ఈ ఏడాది మే 3వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్-యూజీ 2026 పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. తన పర్యవేక్షణలో నిర్వహించే అన్ని పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొంది.

పేపర్ లీకేజీ, మాల్ ప్రాక్టీస్ వంటి ఘటనలు జరగకుండా ఉండేలా చర్యలు చేపట్టేందుకు కేంద్ర విద్యాశాఖతో

- మిగతా 2లో





## దేశానికి రుతుపవనాల షాక్.. ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం!

- 2026 నైరుతి రుతుపవనాలపై ఐఎండీ కీలక అంచనా
- దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదుకు అవకాశం
- ఎల్ నినో ప్రభావమే బలహీన రుతుపవనాలకు కారణమని వెల్లడి
- జూన్‌లో ఏపీ సహా పలు రాష్ట్రాల్లో పెరగనున్న వడగాడ్పుల తీవ్రత
- దీర్ఘకాల సగటులో 90 శాతం వర్షపాతమే నమోదయ్యే సూచనలు

- మిగతా 2లో



## రిజర్వ్ చేసిన మూడు నెలల్లో తీర్పులివ్వండి

### హైకోర్టులకు 'సుప్రీం' ఆదేశాలు


పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర హైకోర్టుల్లో తీర్పు రిజర్వ్ చేసిన తర్వాత దానిని వెలువరించేందుకు అత్యధికంగా 3 నెలలు మాత్రమే సమయం తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టుల్లో తీర్పు రిజర్వు చేసిన తర్వాత కూడా పలు కారణాలతో

- మిగతా 2లో

## తెలంగాణలో ఉండాలంటే వీసా కావాలా?.. సీఎం రేవంత్‌కు ఏపీ బీజేపీ నేత సూటి ప్రశ్న

- తెలంగాణలో ఉండాలంటే పాస్‌పోర్ట్, వీసా కావాలా అని బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్న
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌ను బెదిరించిన ఎమ్మెల్యే సామేల్‌పై కేసు పెట్టాలని డిమాండ్
- హైదరాబాద్‌లో ఏపీ నేతల పెత్తనం ఏంటని ప్రశ్నించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్
- ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను ఏపీ పోలీసులు అరెస్ట్ చేస్తారనే ప్రచారంతో మొదలైన వివాదం
- ఐదు కోట్ల ఆంధ్రులను అవమానించడం న్యాయమేనా? అని విష్ణువర్ధన్ రెడ్డి ఆవేదన

- మిగతా 2లో



## కుమారుడికి మంత్రి పదవి.. రాహుల్ ముందు సిద్ధూ డిమాండ్ల జాబితా

పెన్ పవర్ డెస్క్:కర్ణాటక ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొ లిగిన సిద్ధరామయ్య శుక్రవారం కాంగ్రె స్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ ఏర్పా టు, మంత్రివర్గ

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# వారే అత్యంత ప్రమాదకరమా? వదిలించుకునేందుకు సిద్ధమయ్యారా?

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీలో ఉన్న నేతలు కొందరి విషయంలో సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది. పార్టీలోనే ఉంటూ పార్టీకి ఇబ్బంది కలిగించే వారిని ఇక ఉపేక్షించకూడదని నిర్ణయించుకున్నారు. ఇటీవల రాజమండ్రిలో జరిగిన సమావేశంలో పవన్ కళ్యాణ్ స్పష్టంగా చెప్పారు. ప్రత్యర్థుల కంటే పార్టీలో ఉంటూనే గోతులు తవ్వేవారు అత్యంత ప్రమాదకరమని అన్నారు. దీనికి ఉదాహరణగా కూడా పవన్ కల్యాణ్ చెప్పారు. పౌరసరఫరాల శాఖలో బియ్యం అక్రమ రవాణా జరుగుతుందని ఒక టీవీ ఛానెల్ కు లీకు ఇచ్చింది కూడా జనసేన నేతేనని, అందుకే మన వద్ద ఉన్న శత్రువులు అత్యంత ప్రమాదకరమని ఆయన చెప్పారు.

**పూర్తి స్థాయిలో నివేదికలు...**

ఆ తర్వాత జిల్లాల నుంచి పూర్తి స్థాయిలో నివేదికలు తెప్పించుకుంటున్నారని సమాచారం. పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారిని బయటకు పంపించేయాలని నేతలను ఆదేశించినట్లు తెలిసింది. అలాంటి వారు రానున్న రోజుల్లో మరింత ప్రమాదకరంగా తయారవుతారని, అందుకోసమే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుగానే అటువంటి వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని పవన్ ఆదేశాలు జారీ చేశారు. పార్టీ కార్యాలయం నుంచే వారిని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించాలని నేతలను కోరినట్లు తెలిసింది. మరొకవైపు వారికి, పార్టీతో ఎలాంటి సంబంధం లేదని కూడా ప్రకటన జిల్లాల వారీగా జారీ చేయాలని కూడా పవన్ చెప్పినట్లు సమాచారం.

**కొంతకాలంగా అసమ్మతి గళాన్ని...**

జనసేనలో గత కొంతకాలంగా అసమ్మతి గళాన్ని కొందరు నేతలు వినిపిస్తున్నారు. అనేక జిల్లాల్లో తమకు పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉన్న నేతలపై కూడా సోషల్ మీడియలో పోస్టులు పెడుతున్నారు. దీంతో పవన్ కల్యాణ్ వీరిని వీలయినంత వరకూ త్వరగా వదిలించుకోవడమే మంచిదన్న అభిప్రాయానికి వచ్చారు. దాదాపు పది నుంచి పదిహేను మంది నేతలు రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి వారిని గుర్తించినట్లు సమాచారం. వారిపై త్వరలోనే వేటు వేయడానికి సర్వం సిద్ధమయింది. పార్టీని వీళు డ్యామేజీ చేసినంతగా ప్రత్యర్థి పార్టీలు కూడా నష్టం చేయడం లేదని గుర్తించని జనసేనాని ఆ దిశగా నిర్ణయం తీసుకున్నారని తెలిసింది.

## యువతను ఇలా నిరాశపరచకూడదు

- మొదటి పేజి తరువాయి

కలిసి పనిచేస్తున్నట్లు పేర్కొంది. పరీక్షల్లో పారదర్శకతను పెంచేందుకు కేంద్రం ఏర్పాటు చేసిన మాజీ ఇస్రో ఛైర్మన్ కె. రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సులలో చాలావరకు ఇప్పటికే అమలు చేసినట్లు తెలిపింది. పరీక్ష విధానంలో తాము తీసుకొచ్చిన సంస్కరణలు, భద్రతా మార్పులను కోర్టుకు వివరించింది.

ఎన్టీఏ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం కోసం 16 కొత్త సీనియర్ పోస్టులను ఏర్పాటు చేశామని, టెక్నాలజీ ఆపరేషన్స్, టెస్ట్ సెక్యూరిటీ పర్యవేక్షణకు ఇద్దరు జాయింట్ సెక్రటరీల స్థాయి అధికారులను అడిషనల్ డైరెక్టర్స్ జనరల్‌గా నియమించినట్లు అఫిడవిట్‌లో పేర్కొంది. పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయడం, పరీక్ష పూర్తయ్యాక 90 రోజుల పాటు ఫుటేజీని భద్రపరచాలని ఆదేశించినట్లు తెలిపింది.

భవిష్యత్తులో నీట్ పరీక్షలను కంప్యూటర్ ఆధారిత పరీక్ష మోడ్‌లో నిర్వహించాలా లేక పెన్ అండ్ పేపర్ పద్ధతిలోనే కొనసాగించాలా అనే అంశంపై అత్యున్నతస్థాయి కమిటీ సంబంధిత మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరిపి త్వరలో ఓ నిర్ణయం తీసుకోనుందని కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. ఐఐటీ, యూజీసీ, సీబీఎస్ఈ తదితర సంస్థల నిపుణులను ఎగ్జామినేషన్ మేనేజ్‌మెంట్‌లో భాగస్వామ్యం చేసినట్లు ఎన్టీఏ కోర్టుకు తెలిపింది.

## మహానాడు విజయాన్ని అందరికీ అంకితం చేస్తున్నా

- మొదటి పేజి తరువాయి

తాను ఈ పదవిని చేపట్టిన తర్వాత జరిగిన తొలి మహానాడు ఇదని అన్నారు. టీడీపీ టీమ్ కృషి వల్ల మహానాడు విజయవంతం అయిందని చెప్పారు.మహానాడు 2026 విజయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు, మహానాడు కమిటీలు, పార్టీ కార్యాలయ యంత్రాంగం, బ్యాక్ ఆఫీస్, సాంకేతిక సిబ్బంది, MYTDP, ITDP, అనుబంధ సంఘాలు, మీడియా మిత్రులు, సోషల్ మీడియా అభిమానులు, ఎన్ఆర్ఐలు, మిత్రపక్షాలు, ప్రజలు, భద్రతా సిబ్బంది అందరికీ అంకితం చేస్తున్నానని తెలిపారు. మీ కృషికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నానని చెప్పారు. నెల్లూరులో జరగాల్సిన మహానాడును ప్రధాని మోదీ పిలుపుతో, అందరి ఆమోదంతో హైబ్రిడ్ విధానంలోకి మార్చామని లోకేశ్ తెలిపారు. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకోవడాన్ని చంద్రబాబు మనకు నేర్పారని... ఆ నేర్పును హైబ్రిడ్ మహానాడుకు ఉపయోగించి విజయవంతం చేశామని చెప్పారు. ఇప్పుడు ప్రతి ఇల్లు, ప్రతి పల్లె మహానాడుకు వేదిక అయిందని అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీర్మానం చేయడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయిందని... ఇది మహానాడు సాధించిన మరో ఘన విజయమని చెప్పారు.

## హైదరాబాద్‌లో కోట్ల రూపాయల భూకబ్జాకు యత్నం..

హైదరాబాద్ ప్రాంతంలో రూ.1,500 కోట్ల విలువైన భూమి కబ్జాకు యత్నించిన ఏపీకి చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పరారీలో ఉన్నారని శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. డీసీపీ ఈరోజు మీడియా సమావేశం నిర్వహించారు. నకిలీ పత్రాలతో బ్రహ్మనాయుడు, మరికొందరు కలిసి గండిపేటలో భూమి కబ్జాకు ప్రయత్నించారని తెలిపారు. గండిపేట తహసీల్దారు ఫిర్యాదుతో ఈ విషయం వెలుగు చూసిందని అన్నారు. గండిపేట సర్వే నెంబర్ 18లో భూమిని కబ్జా చేసేందుకు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారని డీసీపీ వెల్లడించారు. నకిలీ పత్రాలను సృష్టించిన ముగ్గురు వ్యక్తులు నిమ్మల రాజేశ్ గౌడ్, వేణుగోపాల్, సాయి కిరణ్‌లను అరెస్టు చేసినట్లు చెప్పారు. అయితే మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, బొల్లా రమేశ్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ సర్వే నెంబర్‌లోని భూమిని క్రమబద్ధీకరించిందని తప్పుడు జీవోలు సృష్టించారని, ఇవి సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయని అన్నారు. దీంతో అప్రమత్తమైన తహసీల్దారు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

చట్టబద్ధమైన హక్కులు లేకుండానే భూమిని విక్రయించాలని కుట్ర చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు డీసీపీ తెలిపారు. ఎకరా భూమిని

రూ.3.5 కోట్లకు విక్రయించాలని నిర్ణయించుకున్నారని అన్నారు. కోర్టు ఆదేశాలతో నిందితుల ఇళ్లలో సోదాలు నిర్వహించి బ్యాంకు పాస్ పుస్తకాలు, మొబైల్, ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ భూమికి సంబంధించి ఇప్పటికే డబ్బులు చేతులు మారినట్లు గుర్తించామని డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.

# బాదం పప్పు బాగోతాలు -7

- ఏ సెటిల్మెంట్ అయినా త్రిమూర్తుల కనుసన్నల్లోనేనా..?
- మధ్యవర్తుల ముసుగులో నడుస్తున్న మాయాజాలం..?
- ప్రభుత్వ అధికారుల నుంచి భారీ వసూళ్ల ప్రచారం..?
- పోలీస్ -- రెవెన్యూ -- మున్సిపాలిటీపై ప్రభావం చూపుతున్నారనే గుసగుసలు..!
- తాడేపల్లిగూడెం కేంద్రంగా విస్తరించిన నెట్‌వర్క్‌పై అనుమానాలు..!
- పెంటపాడులో ఇనాం భూముల ఆన్‌లైన్ ప్రక్రియపై ప్రశ్నల వర్షం..!
- నిబంధనల కంటే ముందే ఫైళ్లు పరుగులు పెట్టాయా..?
- ఆరోపణలపై స్పందించేది ఎవరు..?
- విచారణ చేపట్టేది ఎప్పుడు..?

**ఎడిటర్, పెన్ పవర్ భీమవరం/తాడేపల్లిగూడెం, మే 29:** తాడేపల్లిగూడెం పట్టణం నుంచి పెంటపాడు మండలం వరకు ఇటీవల వినిపిస్తున్న కొన్ని ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. అధికార వ్యవస్థ చుట్టూ తిరుగుతున్న ఈ ప్రచారాలు, మధ్యవర్తుల పాత్ర, భూ వ్యవహారాలపై తలెత్తుతున్న సందేహాలు ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారినట్లు సమాచారం.

స్థానిక వర్గాల కథనం ప్రకారం, తాడేపల్లిగూడెం పట్టణంలో ఒక ప్రభుత్వ అధికారిని లక్ష్యంగా చేసుకుని కొందరు మధ్యవర్తులు ద్వారా "బాదం పప్పు" భారీ మొత్తాలు వసూలు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో లక్షల రూపాయల మేర నగదు చేతులు మారినట్లు విశ్వసనీయ ప్రచారం జరుగుతోంది..? స్థానికంగా ఈ అంశం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీస్తుంది.

**త్రిమూర్తుల మాయాజాలమా..?**

"అధికారులతో మాకు పరిచయాలు ఉన్నాయి...", "మీ సమస్య పరిష్కరిస్తాం...", "మీ పని వెంటనే పూర్తి చేస్తాం..." అంటూ కొందరు వ్యక్తులు అమాయక ప్రజలను ప్రభావితం చేసి డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు ఎప్పటినుంచో ఉన్నాయి. ప్రస్తుతం తాడేపల్లిగూడెంలో వినిపిస్తున్న ప్రచారాలు కూడా అదే తరహాలో ఉన్నాయా..? లేక వాస్తవంగా ఏదైనా ఆర్థిక లావాదేవీలు జరిగాయా..? అన్నది శాఖ పరమైన విచారణలో తేలాల్సి ఉంది.

**ఏ సెటిల్మెంట్ అయినా కేరాఫ్ త్రిమూర్తులేనా..?**

జిల్లాలో జరిగే ఏ చిన్న సెటిల్మెంట్ అయినా ఏ పెద్ద లావాదేవీలైనా... ఈ ముగ్గురు కనుసనల్లోనే జరుగుతాయని వీరికి తెలియకుండా చీపురుపల్లి కూడా బయటకు వెళ్ళదని, అంత నెట్వర్క్ ఈ ముగ్గురు మధ్య ఉందని ఒక విధంగా చెప్పాలంటే.. తాడేపల్లిగూడెం అడ్డాగా చేసుకుని పరిపాలనా పరంగా పోలీస్, రెవెన్యూ.. మున్సిపాలిటీ ను మీరు ముగ్గురు మూడు ముక్కలుగా పంచుకున్నారని సమాచారం... ఎస్.బి అయిన ఇంటెలిజెన్స్ అయినా వారికి దాసోహం అంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి... మరి దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో చూడాల్సిందే..?

**పెంటపాడులో ఇనాం భూముల వ్యవహారం...**

ఇదే సమయంలో పెంటపాడు మండల పరిధిలోని సునీల్ ఇనాం భూములకు సంబంధించిన అంశాలు కూడా చర్చనీయాంశంగా మారుతున్నాయి. భూ నమోదు, ఆన్‌లైన్ ప్రక్రియలు, అర్హత ప్రమాణాలకు సంబంధించిన కొన్ని వ్యవహారాలపై స్థానికంగా అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కొన్ని ఫైళ్లు అసాధారణ వేగంతో ముందుకు వెళ్లాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వులు, నిబంధనలు, పరిపాలనా విధానాలు పూర్తిగా అమల్లోకి రాకముందే చాలా వరకు ఆన్ లైన్ ప్రక్రియలు జరిగాయని..? ఈ ప్రక్రియలన్ని అన్ని చట్టబద్ధంగానే జరిగాయా..? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. భూ వ్యవహారాల్లో అన్ని నిబంధనలు పాటించారా..? ప్రజల నుంచి వసూళ్ల ఆరోపణల్లో ఎంత వరకు నిజం ఉంది..? సంబంధిత శాఖలు విచారణ చేపడతాయా..? ఆరోపణలపై బాధ్యులు స్పందిస్తారా..? ప్రజల్లో నెలకొన్న అనుమానాలకు సమాధానం ఎవరు చెబుతారు..?

ంచివరిగా ప్రభుత్వ కార్యాలయాలపై ప్రజలకు విశ్వాసం ఉండాలంటే ప్రతి ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని సామాన్యులు అభిప్రాయపడుతున్నారు. ఆరోపణలు నిజమా కాదా అన్నది విచారణలో తేలాల్సి ఉన్నప్పటికీ, ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**ఎపిసోడ్ -17 లో**

**తాడేపల్లిగూడెంలో అంతా కామనే...**
**అందరిదీ ఒకదారి.. బాదంపప్పుది దొడ్డి దారి...**
**పై అధికారినే కంట్రోల్ లో పెడుతున్నాడట..?**
**త్రిమూర్తులు బాగుంటే బాదం పప్పు బాగున్నట్టేనా..?**

## జగన్ పీఏకి అన్ని కోట్లు ఎలా వచ్చాయి?

- మొదటి పేజి తరువాయి

జగన్ పీఏ నాగేశ్వరరావు (కేఎన్ఆర్) భార్య ఖాతాలోకి 2019-24 మధ్య కాలంలో రూ. 20 కోట్లు వచ్చాయని ఆరోపించారు. ఒక సాధారణ పీఏ భార్య ఖాతాలోకి అన్ని కోట్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. బెంగళూరుతో పాట పలు ప్రాంతాల్లో ప్లాట్లు ఎలా వచ్చాయని నిలదీశారు. జగన్ పీఏకు మూడు రాష్ట్రాల్లో ఆస్తులు ఉన్నాయని అన్నారు. మరోవైపు లిక్కర్ స్కామ్ లో కేఎన్ఆర్ ను సిట్ అధికారులు నిన్న ప్రశ్నించారు. నిన్న ఉదయం 11 గంటల నుంచి రాత్రి వరకు విచారించారు.

## ర్ణాటకలో రాజ్యసభ ఎన్నికలు... రాహుల్ గాంధీతో షర్మిల భేటీ

కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. కర్ణాటకలో త్వరలో రాజ్యసభ ఎన్నికలు ఉన్నాయి. ఇలాంటి సమయంలో ఆమె పార్టీ అగ్రనాయకుడితో భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఢిల్లీలో జరిగిన ఈ భేటీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉన్నారు. కర్ణాటక నుంచి రాజ్యసభ సీటును షర్మిల కోరుతున్నట్లు మీడియాలో ప్రచారం సాగుతోంది.వైఎస్సార్‌టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసిన సమయంలో షర్మిలకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం రాజ్యసభ సీటును హామీ ఇచ్చిందని తెలుస్తోంది. ఇప్పుడు కర్ణాటకలో రాజ్యసభ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో, ఏపీలో పార్టీని బలోపేతం చేయడానికి, రాజ్యసభలో కాంగ్రెస్ తరఫున ఏపీ గొంతును వినిపించడానికి తనకు రాజ్యసభ సీటును ఇవ్వాలని ఆమె కోరుతున్నారని తెలుస్తోంది.రాహుల్ గాంధీతో భేటీ అనంతరం షర్మిల కారులో వెళుతుండగా మీడియా పలకరించింది. ఈ సమావేశంలో ఎప్పటిలా సాధారణ సమీక్ష జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఏపీ తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు చెప్పారు. రాహుల్ గాంధీతో భేటీలో షర్మిలతో పాటు ఆమె భర్త అనిల్ కుమార్ కూడా పాల్గొన్నారు.

## తెలంగాణలో ఉండాలంటే వీసా కావాలా?.. సీఎం రేవంత్‌కు ఏపీ బీజేపీ నేత సూటి ప్రశ్న

ప్రొఫెసర్ నాగేశ్వర్‌కు సంబంధించిన వివాదం తెలుగు రాష్ట్రాల మధ్య రాజకీయ దుమారం రేపుతోంది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ చేసిన వ్యాఖ్యలకు ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి గట్టిగా బదులిచ్చారు. "తెలంగాణలో బతకాలంటే ప్రత్యేక పాస్‌పోర్ట్, వీసా ఏమైనా కావాలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు?" అంటూ ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు.చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను ఉద్దేశించి 'వెంటనే జూబ్లీహిల్స్ వదిలి వెళ్లిపోవాలి' అంటూ బెదిరింపులకు దిగిన కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్‌పై సుమోటోగా కేసు నమోదు చేయాలని తెలంగాణ డీజీపీని విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఒక ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులకే ఇలాంటి బహిరంగ బెదిరింపులు వస్తే, ఇక తెలంగాణలో సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఐదు కోట్ల మంది ఆంధ్రులను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ప్రజలు అందరినీ ప్రేమించే వారని, కానీ కొందరు రాజకీయాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**వివాదానికి నేపథ్యం ఇదే..**

మూడు రోజుల క్రితం ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను అరెస్ట్ చేసేందుకు ఏపీ పోలీసులు హైదరాబాద్ వచ్చారంటూ ప్రచారం జరిగింది. దీనిపై కొందరు జర్నలిస్టులతో కలిసి తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ స్పందించారు. చంద్రబాబు, పవన్‌లకు హైదరాబాద్‌లో ఏం పని అని ప్రశ్నించారు. తెలంగాణ మేధావులపై అరాచకాలు సాగవని హెచ్చరించారు. బతకడానికి తెలంగాణకు వచ్చిన వారు పద్ధతిగా ఉండాలని, పెత్తనం చెలాయిస్తామంటే ఊరుకునేది లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 60 ఏళ్లు పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఆంధ్రా నేతలకు వ్యతిరేకంగా పోరాటం వస్తుందని ఆయన హెచ్చరించడంతో ఈ వివాదం ముదిరింది.

## ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం!

ఈ ఏడాది దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉండే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తన తాజా నివేదికలో వెల్లడించింది. 2026 రుతుపవనాలకు సంబంధించి విడుదల చేసిన దీర్ఘకాలిక అంచనాల ప్రకారం, జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో వర్షపాతం దీర్ఘకాల సగటు (ఎల్‌పీఏ)లో కేవలం 90 శాతానికి పరిమితం కావొచ్చని తెలిపింది. ఈ అంచనాల్లో 4 శాతం అటూఇటూగా మార్పులు ఉండొచ్చని పేర్కొంది. దీంతో ఈసారి వర్షపాతం 'సాధారణం కంటే తక్కువ' కేటగిరీలోకి వస్తుందని, ఇది వ్యవసాయ రంగం, జలవనరులు, దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం అవుతోంది.ఈ అంచనాలకు ప్రధాన కారణంగా పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న ఎల్ నినో పరిస్థితులను ఐఎండీ పేర్కొంది. ఎల్ నినో సాధారణంగా రుతుపవన వ్యవస్థను బలహీనపరుస్తుంది. మరోవైపు, రుతుపవనాలకు మేలు చేసే ఇండియన్ ఓషన్ డైపోల్ (ఐఓడీ) ప్రస్తుతం తటస్థంగా ఉందని, రుతుపవన కాలంలో కూడా అలాగే కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో, ఈ సీజన్‌లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యేందుకు 84 శాతం అవకాశం ఉందని ఐఎండీ స్పష్టం చేసింది. ఇటీవలి సంవత్సరాలలో ఇది అత్యంత బలహీనమైన రుతుపవన సీజన్లలో ఒకటిగా నిలిచిపోయే ప్రమాదం ఉంది.ప్రాంతాల వారీగా చూస్తే.. దేశంలోని అధిక వర్షాధార వ్యవసాయ ప్రాంతాలు ఉండే 'మాన్‌సూన్ కోర్ జోన్'లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉంటుందని అంచనా వేశారు. ఈశాన్య భారతంలో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉండగా, వాయువ్య, మధ్య, దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలో లోటు వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ తెలిపింది. అయితే, వాయువ్య, ఈశాన్య, తూర్పు భారతంలోని కొన్ని ప్రాంతాలతో పాటు దక్షిణ ద్వీపకల్పంలోని తూర్పు భాగాలలో అక్కడక్కడా సాధారణం నుంచి

అధిక వర్షపాతం కురవవచ్చని పేర్కొంది.

ఇక, జూన్ నెలకు సంబంధించి దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ హెచ్చరించింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, బీహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, గుజరాత్ వంటి పలు రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువ వడగాడ్పులు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నీటి యాజమాన్య పద్ధతులు, కరవును తట్టుకునే విత్తనాల ఎంపిక వంటి ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సలహా ఇచ్చింది. జులై నెలకు సంబంధించిన పూర్తిస్థాయి అంచనాలను జూన్ చివరి వారంలో విడుదల చేయనున్నట్లు ఐఎండీ వెల్లడించింది.

## మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డులు లేకుండా చేస్తాం

- మొదటి పేజి తరువాయి

అయ్యే చెత్త నిర్వహణ కోసం ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. చెత్తను బయోగ్యాస్, కంపోస్ట్ గా మారుస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజల నుంచి చెత్త పన్ను వసూలు చేసిందని... అయినా 150 లక్షల చెత్తను వదిలిపోయిందని నారాయణ విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం వదిలేసిన చెత్తను తాము తొలగిస్తున్నామని చెప్పారు. మున్సిపాలిటీల చెత్తను స్వచ్ఛమైన శక్తిగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వ్యర్థాల నుంచి కూడా సంపద సృష్టించడం కూటమి ప్రభుత్వ విధానమని చెప్పారు.

## రిజర్వ్ చేసిన మూడు నెలల్లో తీర్పులివ్వండి

- మొదటి పేజి తరువాయి

తీవ్ర జాప్యాలు చోటు చేసుకోవడంపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిష్ విపిన్ పంచోలితో కూడిన ధర్మాసనం ఈ మేరకు చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం పలు అంశాలపైనా హైకోర్టులకు మార్గదర్శకాలు జారీ చేసింది. టాయిలెట్‌లో పాత్రల్ని కడగడంపై ఐఆర్‌సీటీసీకి నోటీసు వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన అంశాల్లో 3 నెలల కంటే ముందే తీర్పులను ఆశిస్తున్నాం.

బెయిల్ దరఖాస్తులపై అదే రోజు తీర్పులు ప్రకటించడం ఆదర్శనీయమని.. ఒక వేళ తీర్పు రిజర్వు చేస్తే మర్నాడే దానిని వెలువరించాలి.

బెయిల్‌పై తీర్పు వెలువడిన రోజునే జైలు అధికారులకు ఆర్డర్లను వెంటనే పంపించాలి.

విచారణలోని ఖైదీలను బెయిల్ లభించిన అదే రోజున.. లేకపోతే మరుసటి రోజున విడుదల చేసేయాలి.

ట్రయల్ కోర్టులు నిబంధనలు పాటించిన వెంటనే ఆ విషయాన్ని సంబంధిత రాష్ట్ర హైకోర్టులకు తెలియజేయాలి.

తీర్పులో అమలు చేయాల్సిన భాగాన్ని మాత్రమే ఓపెన్ కోర్టులో వెల్లడించాలి. ఇక తీర్పునకు గల కారణాలతో సహా పూర్తికాపీని ఏడు రోజుల్లోపు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి.

ఈ మార్గదర్శకాలను అమలు చేయడానికి సంబంధిత హైకోర్టుల వెబ్‌సైట్‌లలో ఆయా చీఫ్ జస్టిస్‌ల పర్యవేక్షణలో తగిన మార్పులు చేయాలి.

తీర్పు రిజర్వు చేసిన మూడు నెలల్లో వెలువరించకపోతే.. దానిని రిజిస్ట్రార్ జనరల్ సంబంధిత హైకోర్టు చీఫ్ జస్టిస్ ఎదుటకు తీసుకెళ్లాలి. తీర్పు వెలువరించేందుకు చీఫ్ జస్టిస్ మరో రెండువారాల సమయం ఇవ్వొచ్చు.

అప్పటి తీర్పు రాకపోతే.. కేసును మరో బెంచ్‌కు కేటాయించాలి.

వాదనలు ముగిసి తీర్పు తేదీని రిజర్వు చేస్తే.. దానిని హైకోర్టు వెబ్‌సైట్‌లో స్పష్టంగా వెల్లడించాలి.

ఆయా హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్స్ ఈ మార్గదర్శకాలను తమ చీఫ్ జస్టిస్‌ల ముందుకు తీసుకెళ్లాలి.

2025లో ఝార్ఖండ్ హైకోర్టు వెలువరించిన తీర్పును వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడంపై వచ్చిన పిటిషన్‌ను విచారించి సుప్రీంకోర్టు ఈ మార్గదర్శకాలు జారీ చేసింది.

## కుమారుడికి మంత్రి పదవి.. రాహుల్ ముందు సిద్ధూ డిమాండ్ల జాబితా

- మొదటి పేజి తరువాయి

కూర్పుపై వీరిద్దరూ సమాలోచనలు జరిపారు. సిద్ధూ రాజకీయ భవిష్యత్తుపైనా చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా రాహుల్ ముందు సిద్ధరామయ్య పలు డిమాండ్లను ఉంచినట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. తన కుమారుడు యతీంద్రకు కీలకమైన మంత్రిత్వశాఖను కేటాయించాలని ఆయన హైకమాండ్‌ను కోరినట్లు తెలిపాయి.

రాజీనామా అనంతరం సిద్ధరామయ్య గురువారం రాత్రి ఢిల్లీ వెళ్లారు. శుక్రవారం ఉదయం ఆయన కుమారుడితో కలిసి రాహుల్ గాంధీ ని కలిశారు. రాజ్యసభకు వచ్చేందుకు తనకు ఆసక్తి లేదని.. కర్ణాటక రాజకీయాల్లోనే ఉండాలని అనుకుంటున్నట్లు సిద్ధూ తెలిపారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. దాదాపు గంటసేపు జరిపిన చర్చల్లో కొత్త మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రి పదవి తమ వర్గం వారికి ఇవ్వాలని అడిగినట్లు తెలిపాయి. ఇక, తన కుమారుడికి, విధేయులకు క్యాబినెట్‌లో చోటు కల్పించాలని సిద్ధరామయ్య కోరినట్లు వెల్లడించాయి.తన కుమారుడు యతీంద్రకు వైద్య, విద్య.. వెనుకబడిన తరగతుల వంటి కీలక శాఖల్లో ఏదో ఒకటి కేటాయించాలని ఆయన అడిగినట్లు సమాచారం. లేదంటే గతంలో డీకే శివకుమార్ నిర్వహించిన పరిశ్రమలు, జలవనరుల శాఖ అయినా ఇవ్వాలని గట్టిగా పట్టుబట్టినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ నియామకాలతో పాటు మంత్రివర్గ పదవుల కేటాయింపులకు సంబంధించి పలువురు నేతల జాబితాను సిద్ధరామయ్య.. రాహుల్ గాంధీకి అందజేశారు. ఈ భేటీ తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తో ఆయన భేటీ అయ్యారు.

# లైంగిక దాడులకు పాల్పడేవారిని ఎదుర్కొనే ధైర్యం కిషోర బాలికలలో పెరగాలి .. అత్తోట పోతురాజు..

విజయవాడ, పెన్ పవర్, మే, 29, తాడేపల్లి మండలం గుండిమెడ గ్రామంలో ది 29/05/2026 శుక్రవారం గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో, సరోజిని నాయుడు బాలల పార్లమెంట్ గ్రూప్ సభ్యులకు లైంగిక వేధింపులనునివారించే చైతన్యం పెరగాలి అనే అంశం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిబ్బంది అత్తోట పోతురాజు మాట్లాడుతూ బాలికలపై నిత్యం అనేక రకాల దాడులు జరుగుతూనే ఉన్నాయని ప్రసార మాధ్యమాల ద్వార చూస్తూనే ఉన్నాం ముఖ్యంగా ఆడపిల్లల పై జరిగే అఘాయిత్యాలు లైంగిక హింస, లైంగిక వేధింపులు, గృహ హింస, మానవ అక్రమ రవాణా, నిర్బంధ బాల్య వివాహాలు,డిజిటల్ వేధింపులు,ఆన్ లైన్ వేధింపులు,సైబర్ బుల్లీయింగ్ వంటి అనేక రూపాల్లో దాడులు జరుగుతూనే ఉన్నాయని ఇవి బాలికల శారీరక,మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపి, సామాజిక భద్రతకు ముంపుగా మారుతున్నాయని ఈ సమస్యల నివారణకు కుటుంబం,సమాజం, ప్రభుత్వం సమిష్టిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని లైంగిక వేధింపుల నుండి రక్షణ చట్టం2012 అనేది వేధింపులకు గురైన బాధితులు తమ హక్కులను కాపాడుకోవడానికి బాధితులకు అండగా నిలిచే ఒక భలమైన చట్టం అని ఇది వేధింపులకు గురైన బాధితుల హక్కులను పరిరక్షించడంలో న్యాయస్థానాలకు మరియు పోలీసులకు దిశా నిర్దేశం చేస్తుందని ఈలైంగిక వేధింపులు ఈమధ్య స్పష్టంగా కంటికి కనిపించే వాటికి మించి అనేక రూపాల్లో జరుగుతున్నాయని అవి కేవలం లైంగిక వేధింపులు మాత్రమే,కాకుండా,వివక్షాపూరిత,మానసిక,శారీరక, ఆన్‌లైన్/సైబర్ వేధింపులు, పని ప్రదేశంలో ప్రతికూల ప్రవర్తన వంటివి కూడా జరుగుతున్నాయని ఇటువంటి నేరాల నుండి పిల్లలకు రక్షణగా ఈ పోక్సో చట్టం 2012 ఉందని తెలిపారు. తరువాత మేకల విజయ కుమారి ఆషా వర్కర్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఒక చరిత్రాత్మక ఘట్టంగా,'లైంగిక నేరాల నుండి పిల్లలరక్షణ చట్టం, 2012' రావటం అని మనదేశ జనాభాలో 40 శాతం మంది 18 ఏళ్లలోపు వయస్సు పిల్లలు ఉన్నారని బాలలపై శరీర వేధింపులకు వ్యతిరేకంగా కఠినమైన చట్టాలు లేకపోవడంతో, 2007లో సర్వే చేసిన పిల్లలలో 53 శాతం



మందికి పైగా తాము ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రకాల వైద్యం వేధింపులకు గురౌతున్నారని,ఈ చట్టంలో నిర్దేశించిన శిక్షలు కూడా కఠినంగా ఉండి,నేరం యొక్క తీవ్రతకు అనుగుణంగా ఉంటాయనీ అలానే బాల్య వివాహాల గురించి , ప్రజలందరిలో ఇంకా చైతన్యం పెరగాలని ,గుడ్ టచ్- బ్యాడ్ టచ్ గురించి పిల్లలకు వివరించి ఎప్పుడైనా ఇటువంటి సంఘటన ఎదురైతే వెంటనే తల్లిదండ్రులకు చెప్పాలని లేదంటే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి కంప్లైంట్ చేయాలని ఇటువంటి మంచి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ భవిష్యత్ తరాలు బాగు కోసం ఈ గుడ్ షెఫర్డ్ సంస్థ చేస్తున్న పనులకు ప్రజలందరూ సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సరోజినీ నాయుడు బాలల పార్లమెంట్ సభ్యులు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# గిరిజన ప్రజల కోసం సత్రం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి. ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబుకు గిరిజన, సిపిఐ నాయకుల వినతి



నరసరావుపేట, పెన్ పవర్ మే 29 : నరసరావుపేట: రాష్ట్రంలో పేరుగాంచిన ప్రఖ్యాత శైవక్షేత్రమైన కోటప్పకొండలో గిరిజన ప్రజల కోసం సత్రం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని గిరిజన మరియు సిపిఐ నాయకులు కోరారు. శుక్రవారం నిర్వహించిన ఎమ్మెల్యే గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబుకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాశివరాత్రి, తొలి ఏకాదశి వంటి పండుగ పర్వదినాల సమయంలో పెద్ద ఎత్తున భక్తులు కోటప్పకొండకు తరలివస్తారని తెలిపారు. ఈ సందర్భాల్లో గిరిజన ప్రజలు అన్నదాన కార్యక్రమాలు మరియు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సత్రం అవసరమని పేర్కొన్నారు. ఇతర సామాజిక వర్గాలకు సత్రాల కోసం స్థలాలు కేటాయించినప్పటికీ, గిరిజన ప్రజలకు మాత్రం ఇప్పటివరకు ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పండుగల సమయంలో గిరిజనులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి న్యాయం చేయాలంటే ప్రత్యేకంగా సత్రం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్, అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) పల్నాడు జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు, నాయకులు బి. రాంబాబు నాయక్, సిపిఐ సీనియర్ నాయకుడు ఉప్పలపాటి రంగయ్య, ఎం. రాము నాయక్, షేక్ చిన్న జాన్ సైదా, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలుగు పారపట్టి.. జలధారను నిలబెట్టి

## ఉపాధి హామీ శ్రామికులతో చేయికలిపిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..





విజయవాడ, పెన్ పవర్, మే, 29,జిల్లాలో నీటి వనరుల సంరక్షణ, సుస్థిర జలవ్యవస్థ నిర్మాణం, భూగర్భ జలాల పెంపు, పర్యావరణ సమతౌల్యం కోసం చేపడుతున్న జలధార-జలహారతి కార్యక్రమం విజయవంతంగా అమలవుతోందని.. జలవనరుల సంరక్షణను కేవలం అభివృద్ధి కార్యక్రమంగా కాకుండా భవిష్యత్ తరాలకు భద్రమైన పర్యావరణాన్ని అందించేందుకు జిల్లా యంత్రాంగం కార్యాచరణ రూపొందించి అమలుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం, మూలపాడు జోడిచింతల చెరువులో శుక్రవారం జరుగుతున్న జలధార-జలహారతి పనులను కలెక్టర్ లక్ష్మీశ సమన్వయ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. తానుకూడా పలుగు పారపట్టి చెరువు పనిలో భాగస్వామిగామారి ఉపాధి శ్రామికులను ప్రోత్సహించారు. శ్రామికులతో కలిసి భోజనం చేస్తూ క్షేమసమాచారాన్ని తెలుసుకున్నారు. పనుల పురోగతి, నాణ్యత, శ్రామికులకు అందుతున్న వేతనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సీఎం, డిప్యూటీ సీఎం దార్శనికత, దిశానిర్దేశానికి అనుగుణంగా జిల్లాలో జలధార కార్యక్రమాలను చేపట్టామని... జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 445 చెరువుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి, దశల వారీగా పనులు చేపడుతున్నామని తెలిపారు. వీటి పూర్తిస్థాయి సామర్థ్యం 10.4 టీఎంసీలు కాగా ప్రస్తుతం వీటి సామర్థ్యం 5.5 టీఎంసీలు మాత్రమేనని.. వచ్చే వర్షాకాలం నాటికి అన్ని చెరువులను పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం ఉన్న చెరువులుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. చెరువుల పూడిక తొలగింపు, నీటి నిల్వ సామర్థ్య పెంపు, ఫీడర్ ఛానళ్ల పునరుద్ధరణ, గట్ల నిర్మాణం, చెరువు కట్టల బలోపేతం వంటి పనులను విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ చెప్పారు. జిల్లాలో జలధార కింద ఉపాధి హామీ పథకం అనుసంధానంతో రూ. 87 కోట్లతో చేపట్టేందుకు 1,300 పనులను గుర్తించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన పనులు వడివడిగా ముందుకు సాగుతున్నాయన్నారు. ఫీడర్ ఛానళ్లు, ఎగ్జిట్ కెనాళ్ల అభివృద్ధికి, అనుసంధానానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఆర్థిక వృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు చెరువుల పునరుద్ధరణ ద్వారా వర్ష జలాలు భూమిలోకి ఇంకి భూగర్భ జలాల మట్టం పెరగడంలో గణనీయ ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

దీని వల్ల వ్యవసాయానికి నీటి అందుబాటు మెరుగుపడటంతో పాటు తాగునీటి సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయని చెప్పారు. జలధార కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామని, మండల, గ్రామ స్థాయిలో ఏర్పాటైన కమిటీలు చెరువుల పరిరక్షణ, పనుల పర్యవేక్షణ, అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నాయని తెలిపారు. అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పరిశీలిస్తున్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపల పెంపకం, పశుసంవర్ధక రంగం, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు కూడా ఈ కార్యక్రమం మేలు చేస్తోందని తెలిపారు. ఈ విధంగా జలధార-జలహారతి కార్యక్రమం ద్వారా డ్వామా, ఇరిగేషన్, అటవీ, భూగర్భ జలవనరులు తదితర శాఖల అధికారుల సమన్వయంతో టీమ్ ఎన్టీఆర్ కృషిచేస్తోందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, డీఎఫ్‌వో జి.సతీష్, ఎంపీడీవో డి.శకుంతల, ఏపీవో ప్రమీల తదితరులు పాల్గొన్నారు...

# డీఎస్సీ అవకతవకలపై విచారణ కోరుతూ నరసరావుపేటలో నిరసన





నరసరావుపేట, పెన్ పవర్ మే 29 : నరసరావుపేట: డీఎస్సీ నియామకాలలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ శుక్రవారం పల్నాడు జిల్లా విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నరసరావుపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విధాన నిర్ణయ మండలి సభ్యులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. అలాగే పల్నాడు జిల్లా పని అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి, విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ, ఈరోజు డిగ్రీలు పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగాల కోసం రోడ్డెక్కే పరిస్థితి రావడానికి ప్రస్తుత ప్రభుత్వం కారణం కాదా? అని ప్రశ్నించారు. భారీ స్థాయిలో ఉపాధ్యాయ నియామకాలు చేస్తామని చెప్పి నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారని, డబ్బులకు ఉద్యోగాలు అమ్ముకుంటున్న పరిస్థితి చాలా దారుణమని విమర్శించారు. భారీ నియామకాల పేరుతో ప్రజలను మోసం చేయడం కూటమి ప్రభుత్వానికి తగదన్నారు. ఇక ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన స్థాయిలో కనిపించడం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో చేపట్టిన అభివృద్ధి ఫలితమని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, మహాసభల పేరుతో ప్రజల వద్ద నుండి అధికంగా చందాలు వసూలు చేస్తున్నారని, ఇవ్వని పక్షంలో పింఛన్లు తొలగిస్తామని బెదిరించడం దారుణమని అన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజలపై ఒత్తిడి తీసుకువస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని, ప్రజల డబ్బులను స్వప్రయోజనాలకు వినియోగించడం ప్రభుత్వ లక్ష్యంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# విద్యార్థుల భద్రత కోసం హాస్టళ్లలో సీసీ కెమెరాలు.. మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి..







విజయవాడ, పెన్ పవర్, మే, 29, ఎస్సీ, ఎస్టీ విధ్యార్థులను విద్యా పరంగా ఉన్నత శిఖరాలకు చేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అందుకే గతంలో ఎన్నడూలేని విధంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్, గురుకుల విద్యాలయాల్లో మౌలిక వసతులు పెద్ద ఎత్తున కల్పిస్తున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో సాంఘిక సంక్షేమ హాస్టల్స్, గురుకుల విద్యాలయాలు, వసతి గృహాల విద్యార్థులు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, సిబ్బందికి 2025-26 సంవత్సరానికి ఎస్ఎస్ సీ, ఇంటర్మీడియట్ పరీక్షలో అత్యుత్తమ ర్యాంకులు సాధించినందుకు సన్మాన కార్యక్రమాన్ని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంమని అందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు కల్పించి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. చదువే జీవితాన్ని మార్చగల శక్తివంతమైన సాధనమని పేర్కొన్న మంత్రి, అభివృద్ధికి కులాలు అడ్డంకి కావని, విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాస్టళ్లలో సానిటేషన్, నాణ్యమైన ఆహారం, వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టిన '100 డేస్ యాక్షన్ ప్లాన్' ఫలితంగా గురుకులాలు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల ఆడపిల్లలకు సురక్షిత వాతావరణంలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన 165 మంది రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులను, 132 మంది హాస్టల్ విద్యార్థులను ప్రభుత్వం ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, 3.53 లక్షల మంది ఎస్సీ విద్యార్థులకు రూ. 917 కోట్లు, 2.51 లక్షల మంది ప్రీ-మెట్రిక్ విద్యార్థులకు రూ.320 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. హాస్టళ్ల మరమ్మతులు, అదనపు మరుగుదొడ్లు, కొత్త భవనాల నిర్మాణానికి వందల కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. విద్యార్థుల భద్రత కోసం హాస్టళ్లలో సీసీ కెమెరాలు, శానిటేషన్ కోసం ప్రత్యేక అవుట్‌సోర్సింగ్ వ్యవస్థ, ఆరోగ్య పరిరక్షణ కోసం ఆధునిక సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. హెడ్ ఆఫీస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ ) ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఐఐటీ, నీట్ కోచింగ్ కేంద్రాల సంఖ్యను 10 కు పెంచి, కొత్తగా ఎక్సలెన్స్ సెంటర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది 187 మంది విద్యార్థులు వివిధ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించారని పేర్కొన్నారు. గీతం ఇన్‌స్టిట్యూట్స్ సహకారంతో 600 మంది సోషల్, ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులకు ఉన్నత విద్య, వసతి, ఫీజులను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి తెలియజేశారు. సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం. నాయక్ మాట్లాడుతూ.. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కి విద్యార్థులు, విద్యా సంబంధ కార్యక్రమాలు అంటే చాలా మక్కువని అందుకే తరచూ విద్యార్థులకు కల్పించే సౌకర్యాలపై సమీక్ష చేస్తారన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను అందిపుచ్చుకుని తమ జీవితాలను అత్యుత్తంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియెట్ లో సాధించిన మార్కులు జీవితాంతం గుర్తుంటాయని వీటి ఆధారంగా తమ కెరీర్ ను మలచుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా ఆడబిడ్డలను విద్యాపరంగా ప్రోత్సాహించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో మొదటి, రెండు, మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో పాటు వరుసగా రూ. 20,000, రూ. 15,000, రూ. 10,000 నగదు బహుమతులు అందజేశారు. అలాగే జిల్లా స్థాయి టాపర్లను కూడా ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో సత్కరించారు.

# నరసరావుపేటలో "థాంక్యూ సీఎం సార్ - థాంక్యూ లోకేష్ అన్న" నినాదాలు

మహిళలకు 33% రిజర్వేషన్ తీర్మానంపై మహాశక్తి మహిళల హర్షాతిరేకాలు నరసరావుపేటలో ప్రదర్శన
ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే
డాక్టర్ చదలవాడ అరవింద బాబు, టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ జాన్ సైదా




నరసరావుపేట, పెన్ పవర్ మే 29: డిజిటల్ మహానాడు-2026 వేదికగా మహిళలకు రాజకీయాల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని తెలుగుదేశం పార్టీ తీర్మానించడాన్ని స్వాగతిస్తూ శుక్రవారం నరసరావుపేటలో మహాశక్తి మహిళలు, వీర మహిళలు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో స్థానిక గుంటూరు రోడ్‌లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. మహిళలు థాంక్యూ సీఎం సార్ - థాంక్యూ లోకేష్ అన్న అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ప్లే కార్డులు ప్రదర్శించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ డిజిటల్ మహానాడు-2026లో మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని చేసిన తీర్మానానికి నరసరావుపేట నియోజకవర్గం తరపున పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. 2029 సాధారణ ఎన్నికలకు ముందే రిజర్వేషన్ స్థానాలను మహిళలకు కేటాయిస్తే వారు మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటారని, ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. ఈ తీర్మానంతో మహిళలు ఢిల్లీ నుంచి గల్లీ వరకు రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించేందుకు సంతోషంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ జాన్ సైదా మాట్లాడుతూ పార్లమెంటులో తీర్మానం కంటే ముందే మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించిన మొదటి రాజకీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ నిలుస్తుందని అన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఈ ప్రకటన చేయడం చరిత్రలో నిలిచిపోతుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపీ మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంచర్ల శ్రీనివాసరావు ను అభినందించిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట , పెన్ పవర్, మే 29 : చిలకలూరిపేట : మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో, శంకర్ కంటి వైద్యశాల సహకారంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కంచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా ప్రత్తిపాటి పుల్లారావు రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తూ పేదల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. పేద ప్రజల కోసం ఇంతకు ముందు ఎవరూ చేయని విధంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను కూడా పేదలకు ఉచితంగా అందిస్తున్న ఘనత ప్రత్తిపాటి పుల్లారావుదేనని కొనియాడారు.నియోజకవర్గంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్న నాయకుడు మరొకరు లేరని పేర్కొంటూ, 43 ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం చిన్న విషయం కాదని, ఇది ఎంతో వ్యయంతో కూడుకున్న కార్యక్రమమని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పెద్దలు, సీనియర్ నాయకులు మాట్లాడుతూ శిబిరం విజయవంతానికి కృషి చేసిన కంచర్ల శ్రీనివాసరావును అభినందించారు. ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి మూలస్తంభంగా నిలిచి, ముందుండి సమన్వయం చేస్తూ కార్యక్రమాన్ని



విజయవంతంగా నిర్వహించిన ఆయన సేవలను కొనియాడుతూ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రజా సేవ పట్ల ఆయన చూపుతున్న అంకితభావం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు వీరితో పాటు ప్రత్తిపాటి పుల్లారావు కుటుంబ సభ్యులు కూడా కంచర్ల శ్రీనివాసరావును ప్రత్యేకంగా అభినందిస్తూ, కార్యక్రమం విజయవంతానికి ఆయన చేసిన కృషిని ప్రశంసించారు.

# కారు ప్రమాదం లో తాత, మనవరాలికి గాయాలు



చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, మే 29 : యడ్లపాడు: జాతీయ రహదారిపై కారు ప్రమాదం చోటుచేసుకుంది. యడ్లపాడుకు చెందిన జగదీష్ (75) తన 8 ఏళ్ల మనవరాలు జగదీశ్వరితో కలిసి కారులో తిమ్మాపురం వైపు బయల్దేరారు. మార్గమధ్యంలో తిమ్మాపురం సమీపానికి రాగానే వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు హైవేపై మూడు పల్టీలు కొట్టగా, లోపల ఉన్న తాత, మనవరాలికి గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన 108 సిబ్బంది బాధితులను ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు.

# జూన్ 2న డాక్టర్ డా.ఎన్.టీ.ఆర్ హెల్త్ యూనివర్సిటీ 29, 30వ కాన్వకేషన్..

విజయవాడ, పెన్ పవర్, మే, 29, డాక్టర్ ఎన్.టి.ఆర్. యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, విజయవాడ 29, 30 వ వార్షిక కాన్వకేషన్ ను జూన్ 2వ తేదీ ఉదయం 11 గంటలకు విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళా క్షేత్రంలో సంయుక్తంగా నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ శుక్రవారం పాత్రికేయుల సమావేశంలో తెలియజేశారు. రాష్ట్ర గవర్నర్ డాక్టర్ ఎన్.టి.ఆర్. యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరై ముఖ్య ప్రసంగం చేయడంతో పాటు విద్యార్థులకు డిగ్రీ పట్టాలు, గోల్డ్ పథకాలు ప్రదానం చేయనున్నారన్నారు. కార్యక్రమం ఉదయం 11 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుందన్నారు. వైద్య రంగంలో విశిష్ట సేవలు అందించిన ఇద్దరు ప్రముఖ కార్డియాలజిస్టులకు విశ్వ విద్యాలయం గౌరవ డాక్టర్ ఆఫ్ సైన్స్ (డి . ఎస్ సి ) పురస్కారాలను ప్రదానం చేయనుందన్నారు. హైదరాబాద్‌లోని ఏఐజి హాస్పిటల్ కు చెందిన ప్రముఖ ఎలక్ట్రోఫిజియాలజిస్ట్, సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సి. నరసింహన్, అపోలో హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పి.సి. రథ్ ఈ గౌరవానికి ఎంపికయ్యారయ్యారన్నారు. 29, 30వ కాన్వకేషన్ కు సంబంధించి మొత్తం 122 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు 162 పతకాలు ప్రదానం చేయనున్నారన్నారు. వీటిలో 123 బంగారు పథకాలు, 39 వెండి పథకాలు ఉన్నాయన్నారు. అదనంగా 37 ఎండోమెంట్ బహుమతులను కూడా అందజేయనున్నారన్నారు. కోవిడ్-19 మహమ్మారి కారణంగా విద్యా సంవత్సరాల్లో ఏర్పడిన జాప్యం నేపథ్యంలో గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా రెండు కాన్వకేషన్ లు కలిపి నిర్వహిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ తెలిపారు. వచ్చే ఏడాది నుంచి యథావిధిగా ఒకే కాన్వకేషన్ ను నిర్వహిస్తామని వెల్లడించారు. కాన్వకేషన్ నికి ముందు రోజు జూన్ 1 వ తేదీ



సాయంత్రం విశ్వ విద్యాలయ ప్రాంగణంలో ప్రీ-కాన్వకేషన్ గెట్-టుగెదర్ డిన్నర్ కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. ఇందులో యూనివర్సిటీ డీన్లు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు పాల్గొంటారన్నారు. ఈ చారిత్రాత్మక కాన్వకేషన్ ను విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఉపకులపతి డాక్టర్ పి. చంద్రశేఖర్ తెలియజేశారు. తదనంతరం కాన్వకేషన్ కు సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు... పాత్రికేయుల సమావేశంలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ డా. సాయి సుధీర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సీహెచ్ శ్రీకాంత్, డైరెక్టర్ ఆఫ్ పబ్లికేషన్స్ డా. సుధ, జాయింట్ రిజిస్ట్రార్ (అడ్మిన్) కే. నిలిమ, జాయింట్ రిజిస్ట్రార్ ( అడ్మిన్) పి. ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు. ..

# పశువులకు నీళ్లు లేవు.. అధికారులకు చలనం లేదు






పెడన, పెన్ పవర్ ప్రతినిధి మే 29 వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో పెడన మండలంలోని చోడవరం, మడకతో పాటు పలు గ్రామాల్లో పశువులకు తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. ప్రభుత్వం గ్రామాల్లో పశువుల కోసం ప్రత్యేకంగా నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, స్థానిక అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.అనేక గ్రామాల్లో పశువులు చెరువులు, కాలువలు ఎండిపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొన్ని చోట్ల మురుగు నీటినే పశువులు తాగుతున్న దృశ్యాలుకనిపిస్తున్నాయి.గ్రామపంచాయతీల వద్ద నిధులు ఉన్నప్పటికీ నీటి తొట్టెల ఏర్పాటు, మరమ్మత్తులపై చర్యలు తీసుకోవడం లేదని పశుపాలకులు మండిపడుతున్నారు. పశువుల దాహార్తిని తీర్చాల్సిన అధికారులు కార్యాలయాలకే పరిమితమయ్యారని విమర్శిస్తున్నారు. వేసవిలో పశువుల సంరక్షణపై గొప్పలు చెప్పే అధికారులు క్షేత్రస్థాయిలో మాత్రం కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లేదుఇప్పటికైనా మండల అధికారులు స్పందించి ప్రతి గ్రామంలో పశువుల కోసం తాగునీటి తొట్టెలు ఏర్పాటు చేసి నిరంతరంగా నీటి సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే పశువులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని పశువుల యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై పెడన ఎంపీడీవో అరుణకుమారిని వివరణ కోరగా మండలంలో ఉన్నటువంటి నీటి తొట్టెలపై పర్యవేక్షణ చేసి నిరుపయోగం గా ఉన్న వాటిని ఉపయోగంలోకి తీసుకువస్తానని వివరణ ఇచ్చారు

# చోడవరంలో విద్యుత్ దొంగలు బుక్కయ్యారు





పెడన పెన్ పవర్ ప్రతినిధి,మే 29 పెడన మండల పరిధిలో చోడవరం లో కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్‌కు అక్రమంగా విద్యుత్ సరఫరా చేసిన ఘటన వెలుగులోకి రావడంతో విద్యుత్ శాఖ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. అధికారిక అనుమతులు లేకుండా సమీప విద్యుత్ లైన్ నుంచి నేరుగా కనెక్షన్ తీసుకుని నిర్మాణ పనులకు విద్యుత్ వినియోగిస్తున్నట్లు స్థానికుల ఫిర్యాదుల మేరకు అధికారులు దాడులు నిర్వహించారు.విద్యుత్ శాఖ ఏఈ పోలగాని ఏడుకొండలు ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీలు చేపట్టి అక్రమ కనెక్షన్‌ను తొలగించారు. విద్యుత్ చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించి వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా విద్యుత్ నష్టం అంచనా వేసి జరిమానాలు విధించినట్లు సమాచారం. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా విద్యుత్ వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ పనుల పేరుతో కొందరు నిబంధనలు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని విద్యుత్ శాఖ స్పష్టం చేసింది.

# పన్నులు మాత్రం వసూలు.... పనులు మాత్రం శూన్యం

పెడన పెన్ పవర్ ప్రతినిధి మే 29 బంటుమిల్లి మండలం అర్తమూరు గ్రామంలో వేసవికాలంలో కురిసిన అకాల వర్షానికి గ్రామంలోని పలు కాలనీలు, ప్రధాన రహదారులు జలమయంగా మారాయి. గంటపాటు కురిసిన వర్షానికే రోడ్లపై భారీగా నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా తక్కువ స్థాయి ప్రాంతాల్లో ఇళ్ల ముందు వరకూ వర్షపు నీరు చేరడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ కాలువలు సక్రమంగా లేకపోవడం, ఉన్న కాలువల్లో మట్టి, చెత్త పేరుకుపోవడంతో నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేక రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి.పాఠశాలలకు సెలవులు కావడంతో విద్యార్థులు ఆటలాడుకుంటూ డ్రైనేజీలో పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నట్టు గ్రామ ప్రజలు వాపోతున్నారు , ఉద్యోగాలకు వెళ్లే ప్రజలు నీటిలోనే నడుచుకుంటూ వెళ్లాల్సిన



పరిస్థితి ఏర్పడింది. ద్విచక్ర వాహనదారులు పలుచోట్ల జారి పడిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని స్థానికులు చెబుతున్నారు. నిల్వ నీటితో దోమలు అధికమై అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.ఈ సమస్యపై పలుమార్లు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం ముందే డ్రైనేజీల శుభ్రపరిచే పనులు చేయాల్సి ఉండగా అధికారులు నిర్లక్ష్యం వహించారని విమర్శిస్తున్నారు. కేవలం పన్నులు వసూలు చేయడంలోనే అధికారులు ఆసక్తి చూపుతున్నారని, ప్రజా సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఈ విషయంపై సంబంధిత పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా నిలువ ఉన్న నీటిపై తక్షణమే చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.

# ఉరుములు మెరుపులతో పెనుగాలుల బీభత్సం

ముద్దనూరు (కడప) : పెన్ పవర్, మే, 29 గురువారం రాత్రి ఉరుములు, మెరుపులు భారీ ఈదురుగాలులతో కురిసిన వర్షం ధాటికి భారీ వృక్షాలు, కొమ్మలు నేలకొరిగాయి.వర్షం తక్కువ ఈదురు గాలులు ఎక్కువగా వీయడంతో మండల వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలు, చెట్లు,కొమ్మలు విరిగి పడ్డాయి. వందల ఏళ్ల నాటి చరిత్ర కలిగిన పెద్ద వేప చెట్టు సైతం కూలిపోయాయి. ఎన్నో ఏళ్లుగా ప్రయాణికులకు నీడను ఇస్తున్న వేప చెట్టు వేర్లతో సహా నేల కొరిగింది. ముద్దనూరు పాత బస్టాండ్ కూడలిలో, రైల్వే గేటు సమీపంలో, రైల్వే స్టేషన్ వెళ్లే దారిలో చెట్ల కొమ్మలు విరిగి రోడ్డుపై పడ్డాయి. స్థానిక ఎల్ ఎమ్ కాంపౌండ్, ప్రాథమిక పాఠశాలలో పదుల సంఖ్యలో చెట్లు, కొమ్మలు విరిగి రోడ్లపై విద్యుత్ తీగలపై పడడంతో తీగలు తెగి రోడ్డుపై పడ్డాయి. రాత్రి నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు అంధకారంలో అల్లాడిపోయారు. రోడ్డుపై అడ్డుగా పడిన చెట్లను కాలనీ వాసులు సాయంతో విద్యుత్ అధికారులు తొలగించారు. విద్యుత్ ఎఇ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం చెట్లు తొలగించి, విరిగిన స్తంభాలను పునరుద్ధరించి, తీగలు మరమ్మతులు చేపట్టి కరెంట్ సరఫరా చేశారు.

# మహానాడుకు ఎమ్మెల్యే సైకిల్ ప్రయాణం

---సతీమణి ఆశీస్సులతో మహానాడు బాట

--తిలకం దిద్ది సాగనంపిన సతీమణి

--- సాదాసీదా ప్రయాణంతో ఆకట్టుకున్న ఎమ్మెల్యే

--- కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన సైకిల్ ర్యాలీ



పెడన పెన్ పవర్ ప్రతినిధి మే 29 మహానాడు కార్యక్రమానికి సైకిల్‌పై బయలుదేరిన స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గారికి ఆయన సతీమణి కాగిత శిరీషగారు ప్రత్యేకంగా వీడ్కోలు పలికారు. ఇంటి వద్ద నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సైకిల్ ఎక్కే ముందు సతీమణి తిలకం దిద్దుతూ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ జెండాతో అలంకరించిన సైకిల్‌పై ఎమ్మెల్యే కార్యకర్తల మధ్య ప్రయాణం ప్రారంభించగా, స్థానిక నాయకులు, అభిమానులు హర్షధ్వానాలతో స్వాగతించారు. సాధారణ జీవన విధానాన్ని ప్రజలకు చాటి చెప్పేందుకే ఎమ్మెల్యే ఈ విధంగా సైకిల్‌పై మహానాడుకు వెళ్తున్నట్లు పార్టీ నేతలు పేర్కొన్నారు. సతీమణి ప్రోత్సాహం, కార్యకర్తల ఉత్సాహంతో ప్రారంభమైన ఈ యాత్ర పట్టణంలో ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది. మార్గమధ్యంలో ప్రజలు ఎమ్మెల్యేకు అభివాదం చేస్తూ విజయవంతమైన మహానాడు జరగాలని ఆకాంక్షించారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# జాతీయస్థాయి చౌక్ బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు




చిలకలూరిపేట , పెన్ పవర్, మే 29 : చిలకలూరిపేట : ఇండియన్ చౌక్ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గోవా రాష్ట్రంలో జరిగే మహిళ , పురుషుల చౌక్ బాల్ పోటీలు మే 29 నుండి 31 వరకు జరుగుతాయని అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ ఎస్ సుధాకర్ రావు, చైర్మన్ చేబ్రోలు మహేష్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పురుష , మహిళ జట్లు ఈ టోర్నమెంట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సీఈవో శివరాం , కోచ్ శివాజీ, సురేష్ మేనేజర్లు సంధ్య, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.


# పెద్దపులిని పట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు

## గంగవరం మండలంలోకి రీఎంట్రీ

## అప్రమత్తంగా ఉండాలంటున్నా అటవీ శాఖ ఉన్నతాధికారులు







గంగవరం, పెన్ పవర్, మే 29: పోలవరం జిల్లా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న పెద్దపులిని పట్టుకునేందుకు అటవీశాఖ ముమ్మర ప్రయత్నాలు చేస్తుంది. గత 20 రోజులుగా రాజవోమంగి అటవీ ప్రాంతంలో సంచరిస్తూ సుమారు 15 పశువులను వేటాడి తిరిగి గంగవరం మండలంలోకి రీ ఎంట్రీ ఇచ్చింది. సుమారు 20 రోజులుగా మండలంలో సంచారం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్న మండల ప్రజలకు పులి రీఎంట్రీ తో ప్రజలు కంటిమీద పునుగు లేకుండా భయ ఆందోళనలకు గురి అవుతున్నారు. ఈ నేపథ్యంలో అటవీశాఖ ఉన్నతాధికారుల బృందం గురువారం రాత్రి గంగవరం మండలం పిడతమామిడి వేము లోవ వడ్డీచెరువు రాములుదేవపురం తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా అటవీశాఖ చీఫ్ కన్సర్వేటర్ డాక్టర్ జ్యోతి పోలవరం డి ఎఫ్ ఓ శివకుమార్ గంగుల్ విలేకరులతో మాట్లాడుతూ పెద్దపులిని బంధించేందుకు తమ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న పెద్దపులిని పట్టుకోవడం కొన్ని సాంకేతికపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని కానీ తొందర్లోనే పెద్దపులిని బంధించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పెద్దపులి నీ బంధించేందుకు ప్రత్యేక బృందాలను దింపుతున్నట్లు ఆమె వెల్లడించారు. ప్రజల భయభ్రాంతులకు గురికాకుండా ఉండేందుకు గ్రామస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. పెద్దపులి దాడిలో మృతి చెందిన పశువులకు నష్టపరిహారం కూడా అందించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. రాత్రి సమయాల్లో ప్రజలు ఒంటరిగా అటవీ ప్రాంతాల వైపు పర్యటించవద్దని పశువులను వదల వద్దని ఆమె కోరారు. తమ క్రింది స్థాయి సిబ్బంది అంతా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారని ఆమె స్పష్టం చేశారు. పెద్దపులిని పట్టుకునేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అటవీశాఖ మంత్రి రాష్ట్ర ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ స్పష్టమైన ఆదేశాలిస్తూ అటవీ శాఖ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. వీరి వెంట వెంకటసుబ్బారెడ్డి ,అనూష, రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ సిబ్బంది ఉన్నారు.

# ధరల స్థిరీకరణకు కూటమి ప్రభుత్వం చొరవ



అమరావతి పెన్ పవర్ మే 29. ప్రజలకు నిత్యావసర వస్తువులు అందుబాటు ధరల్లో లభించేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో ధరల మార్పులను నిత్యం సమీక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ధరల స్థిరీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ 8వ సమావేశం శుక్రవారం సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో మంత్రుల కమిటీ సభ్యులు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ, పప్పులు, బియ్యం, వంట నూనెలు, టమోటా, ఉల్లిపాయల వంటి నిత్యావసర వస్తువుల డిమాండ్, రిటైల్ హోల్‌సేల్ మార్కెట్ ధరల పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ ప్రభావంతో కొంతమేర ధరలు పెరిగినా, వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉందన్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా వంటనూనెల ధరలు పెరిగిన నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజలకు అందుబాటు ధరల్లో లభించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఖరీఫ్-2026 సీజన్‌కు ముందస్తు సన్నద్ధత

రాబోయే ఖరీఫ్ సీజన్ దృష్ట్యా వ్యవసాయ , పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నాయని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, మనోహర్ తెలిపారు. రైతులు ప్రాధాన్యత కలిగిన వరి వంగడాలను సాగు చేసేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. డిమాండ్ తక్కువ ఉన్న వరి రకాల సాగు వల్ల ధాన్యం కొనుగోళ్ల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 1010, పీఆర్-126 వంటి రకాలలో అధిక శాతం నూక వస్తుండటంతో వినియోగానికి అనుకూలంగా లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని వివరించారు. ఈ అంశంపై క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తి అవగాహన కల్పించేలా యంత్రాంగానికి సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. వచ్చే మూడు నెలల్లో ధరలను అదుపులో ఉంచేందుకు అవసరమైన ముందస్తు చర్యలపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చామని, మార్కెట్ పరిస్థితులను ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని మంత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్-అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, పౌర సరఫరాల కమిషనర్ కె. కన్నా బాబు, పౌరసరఫరాల కార్పొరేషన్ ఎండీ ఎస్. ఢిల్లీ రావు, ఆయిల్ ఫెడ్ ఎండీ బాలాజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజులు 100 గ్రామలు కార్యక్రమంలో 91వ రోజు ధరణికోట లో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





అమరావతి పెన్ పవర్ మే 29. పల్నాడు జిల్లా అమరావతి మండలం అమరావతి మండలం ధరణికోటలో నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్. 1కోటి 5 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లు,డ్రై, పాఠశాల తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే. భాష్యం ప్రవీణ్ ధరణి కోట నుండి తెలుగుదేశం మాజీ మండల అధ్యక్షుడు మల్లాది విష్ణు ధరణి కోట నుండి వందలాది బైకులతో బైక్ ర్యాలీ నిర్వహించారు పెద్ద ఎత్తున తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మండుటెండలో.. పాపం పసివాళ్లు !

నగరపాలెం (గుంటూరు) : పెన్ పవర్ మే 29. 'మండుటెండలో పాపం పసివాళ్లు–..! మండుటెండలో ఎవ్వరూ బయటకు రాలేని పరిస్థితిలో ... గురువారం గుంటూరు నగరంపాలెం ఈద్గా వద్ద పిల్లలు రోడ్డుపై కూర్చొని భిక్షాటన చేస్తున్న దృశ్యం చూపరులను కలచివేసింది. పెద్దవారే ఎండకు భయపడి బయటకు రాలేని స్థితిలో ఉన్నారని, అలాంటిది ... అమ్మ ఒడిలో, నాన్న ఆలనలో, ఇంట్లో సురక్షితంగా ఉండాల్సిన పసి పిల్లలు మిట్ట మధ్యాహ్నం.. 45 డిగ్రీలకు పైగా కాస్తున్న ఎర్రటి ఎండలో.. నడిరోడ్డుపై అర్ధనగ్నంగా భిక్షాటనకు కూర్చున్నారంటూ ... పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హృదయ విదారక దృశ్యం మన వ్యవస్థల్లోని లోపాలను ప్రశ్నిస్తోందంటూ కొందరు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 'బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిస్తాం.. పిల్లలందరూ బడిలో ఉండాల్సిందే.. నిర్బంధ విద్యను పక్కాగా అమలు చేస్తాం' అని ఏసి గదుల్లో కూర్చుని ప్రసంగాలిచ్చేవారు ఒకసారి వారి వైపు చూడండి అనేలా ఉన్న ఈ చిన్నారుల చిత్రం ప్రశ్నిస్తోందంటూ మరికొందరు అభిప్రాయపడ్డారు.

# డీఎస్సీ అక్రమలపై సిబిఐ విచారణ జరిపించాలి- కాకాణి






నెల్లూరు రూరల్ పెన్ పవర్ మే 29.మే 29 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు నగరంలో కాకాణి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో అవకతవకలకు పాల్పడుతుంది కూటమి ప్రభుత్వ వైఫల్యాలు, మోసాలు ప్రతి ఒక్కరికీ స్పష్టంగా తెలుస్తున్నాయి మెగా డీఎస్సీ పేరుతో రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగులను చంద్రబాబు ఘోరంగా వంచించాడు ఎన్నికలకు ముందు ఊరూరా తిరుగుతూ, తాము అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ తీసుకువస్తామని, నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతామని పదే పదే ప్రగల్భాలు పలికి నిరుద్యోగులను వంచించారు చంద్రబాబు మాటలను నమ్మి ఎంతో మంది నిరుద్యోగులు, ఎన్నో ఆశలతో రాత్రింబవళ్లు కష్టపడి పరీక్షలకు సిద్ధమయ్యారు – అధికారంలోకి రాగానే తొలి సంతకం డీఎస్సీ పైనే పెడతానని చెప్పిన చంద్రబాబు, ఆ తర్వాత ఆ ఊసే ఎత్తకుండా ఎప్పటికప్పుడు వాయిదాలు వేస్తూ వచ్చాడు- 2025లో విడుదల చేసిన డీఎస్సీ ప్రకటనకు సంబంధించి, ఉపాధ్యాయుల నియామకాల్లో నిరుద్యోగులకు అనేక అనుమానాలు, అపోహలు నెలకొన్నాయి ప్రస్తుతం నిరుద్యోగ యువత డీఎస్సీ ప్రక్రియపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు , కూటమి ప్రభుత్వం వారి భవిష్యత్తుతో ఆడుకుంటోంది డీఎస్సీ అంటేనే "డిస్టిక్ సెలెక్షన్ కమిటీ" , ప్రస్తుతం ఈ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ గానీ, జిల్లా స్థాయి అధికారులు గానీ ఎక్కడైనా జోక్యం చేసుకుంటున్నారా?

డీఎస్సీ నియామకాల వ్యవహారమంతా కేవలం ఒక 'రిమోట్ కంట్రోల్' పాలనలా సాగుతోంది , అసలు జిల్లాలల్లో కలెక్టర్లు ఉన్నారా లేదా అనే సందేహం కలుగుతోంది

అసలు కలెక్టర్ల వ్యవస్థను తీసేశారా లేదా డీఎస్సీ అబ్రివేషన్‌నే మార్చేశారా?రాష్ట్రంలో వ్యవస్థలన్నీ పూర్తిగా మారిపోయాయి వీఆర్వో దగ్గర నుంచి, ఎంఆర్ఓ , జిల్లా కలెక్టర్, చివరకు చీఫ్ సెక్రెటరీ దాకా.. అందరిపై మంత్రి నారా లోకేశ్ పెత్తనం నడుస్తోంది. పోలీస్ శాఖలోనూ హోంగార్డ్, కానిస్టేబుల్ నుంచి ఎస్ఐ, సీఐ, డీఎస్పీ, ఎస్పీ, డీజీపీ దాకా అంతా లోకేశ్ కనుసన్నల్లోనే వ్యవహారాలు నడుస్తున్నాయి.అందుకే ఇక్కడ అధికారులు ఎవరూ ఉన్నట్టుగా కనిపించడం లేదు.డీఎస్సీ ప్రక్రియలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయి, ఈ అక్రమాలపై వాస్తవాలు బయటకు రావాలంటే సిబిఐ తో నిష్పాక్షిక విచారణ జరిపించాలి

డీఎస్సీ లో జరిగిన అవకతవకలకు నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే, పోలీసులు అప్రజాస్వామికంగా వ్యవహరించారు

విద్యార్థి నాయకులు ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించారా, లేదా దౌర్జన్యాలు చేశారా? కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదన్నట్టుగా కూటమి ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గం

కూటమి ప్రభుత్వ అణచివేత ధోరణి చూస్తుంటే అప్పటి బ్రిటిష్ పాలకుల రోజులు, ఎమర్జెన్సీ రోజులు గుర్తుకొస్తున్నాయి విద్యార్థి విభాగం నాయకులను బలవంతంగా పోలీసులు, పోలీస్ స్టేషన్ కు తరలించడం దారుణం

చదువు, సంస్కారం లేని నారా లోకేష్ ను తీసుకొచ్చి రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిగా చేయడమే కాకుండా, మానవ వనరుల అభివృద్ధి శాఖను కూడా అప్పగించారంటేనే.. చంద్రబాబు నాయుడికి ఈ సమాజం పట్ల ఎంత చులకన భావం,నిర్లక్ష్యం ఉందో అర్థమవుతోంది"

విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించే వ్యక్తికి సమాజంపై, విద్యా వ్యవస్థపై సమగ్రమైన అవగాహన ఉండాలి

విద్యాశాఖ మంత్రిగా ఉండే వ్యక్తి ఎంతో హుందాగా వ్యవహరించాలి. సబ్జెక్టుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. కానీ, లోకేష్ చదివిన చదువులేంటో, ఇతర దేశాల్లో ఆయన వెలగబెట్టిన రాసకార్యాలు ఏంటో అందరికీ తెలుసు.

చదువు, సంస్కారం లేని లోకేష్ ను విద్యాశాఖ మంత్రి పీఠంపై కూర్చోబెడితే, సమాజంలో ఎలాంటి పరిణామాలు ఉంటాయో ఇదొక ఉదాహరణ

చంద్రబాబు నాయుడి దుర్మార్గపు ఆలోచనల వల్లే రాష్ట్ర విద్యా వ్యవస్థ పూర్తిగా దెబ్బతినే పరిస్థితి వచ్చింది ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించిన కన్వీనర్‌ను మధ్యలోనే అర్ధాంతరంగా ఎందుకు మార్చాల్సి వచ్చిందో సమాధానం చెప్పాలి ఉద్యోగ నియామకాల్లో ఇంతమంది శాశ్వత ఉద్యోగులు ఉండగా, వారిని పక్కన పెట్టి తాత్కాలిక ఉద్యోగుల చేత ఎందుకు ఈ ప్రక్రియను నిర్వహించారు?

క్వశ్చన్ పేపర్ అప్‌లోడ్ చేసిన తాత్కాలిక ఉద్యోగికి జిల్లాలో ప్రథమ స్థానం, రాష్ట్రంలో టాప్ ర్యాంక్ రావడం వెనుక ఉన్న రహస్యం ఏమిటి సదరు వ్యక్తికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం వెబ్‌సైట్ నుండి ఎందుకు తొలగించిందో స్పష్టం చేయాలి పరీక్ష రాసిన అభ్యర్థులందరికీ సంబంధించిన మెరిట్ లిస్ట్‌ను వెబ్‌సైట్‌లో పెట్టి, కేవలం 24 గంటల్లోనే ఎందుకు తొలగించారు పరీక్ష రాసిన ప్రతి ఒక్కరికి మార్కులు వస్తాయి, సున్నా వచ్చినా, పరీక్ష రాసిన ప్రతి ఒక్కరి వివరాలతో కూడిన పూర్తి మెరిట్ జాబితాను ప్రకటిస్తారు మెరిట్ జాబితాను ప్రకటించకుండా,అభ్యర్థులకు ఉద్యోగం వచ్చిందని మొదట ఎస్ఎమ్ఎస్‌లు ( ఎస్ ఎం ఎస్ ) పంపి, .. "అవి కేవలం టెస్ట్ ఎస్ఎమ్ఎస్‌లు మాత్రమే, మీకు ఉద్యోగం రాలేదు" అని చెప్పడం అభ్యర్థులను మోసం చేయడమే, ఉద్యోగ నియామకాలు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలలా లేవు , ఎన్టీఆర్ ట్రస్టు భవన్ లో ఏ విధంగా ఉద్యోగులను నియమించుకుంటారో అదేవిధంగా ఉపాధ్యాయులను దుర్మార్గంగా నియమించుకున్నట్లుగా ఉంది అక్రమ నియామకాలపై నిరుద్యోగులకు అనుమానాలు ఉన్నాయి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అనుమానాలు ఉన్నాయి, మెరిట్ లిస్ట్ ఎందుకు ఎత్తివేశారు? డిస్టిక్ సెలక్షన్ కమిటీకి ఎందుకు బాధ్యతలు అప్పగించలేదు వీటికి సంబంధించి అడిగేందుకు మా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు విద్యాశాఖ కమిషనర్ కార్యాలయానికి వెళితే వారి పట్ల అవమానకరంగా ప్రవర్తించారు దీనిపై సమాధానం చెప్పాల్సిన కమిషనర్ , తనకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదంటూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు

ఈ అన్యాయంపై అభ్యర్థులు, నిరుద్యోగులు కోర్టులను ఆశ్రయిస్తుంటే, "కోర్టులకు వెళ్తే ఊరుకోం" అంటూ ప్రభుత్వం బెదిరింపులకు దిగడం దుర్మార్గమైన చర్య నిరుద్యోగులకు జరిగిన అన్యాయంపై సోదరుడు ఆశ్రిత్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు నిరసన తెలుపుతుంటే అక్రమ కేసులు పెడతామంటూ, భయభ్రాంతులకు గురిచేస్తున్నారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గానీ, అనుబంధ విభాగాలు గానీ ఇలాంటి బెదిరింపులకు భయపడబోము, జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేసే వాళ్ళం, ఆయన ఇచ్చిన గుండె ధైర్యంతో పోరాడుతాం

రాష్ట్రంలో నిరుద్యోగులకు జరిగిన అన్యాయంపై, ఉద్యోగ నియామకాల్లో జరిగిన అవకతవకలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తాం , మార్కెట్‌లో 15 లక్షలు రూపాయలు ఇస్తే ఉద్యోగం ఇస్తామనే ఆడియోలు బయటకు వచ్చాయి. ఆ ఆడియోలపై కూటమి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అందులో మాట్లాడిన వారిని ఎందుకు పోలీస్ స్టేషన్‌లో పెట్టలేదు?"

తప్పులను ఎండగడుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులను, యువకులను నిర్బంధించి పోలీస్ స్టేషన్ కు తరలించడం బాధాకరం మీ బెదిరింపులకు భయపడేది లేదు పోలీస్ స్టేషన్ల ద్వారా అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేసి, నిరసనలను అణచివేయాలని చూస్తే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు మా అధినేత జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో నిరుద్యోగులకు ఎవరికైతే అన్యాయం జరిగిందో వారికి న్యాయం జరిగేంత వరకు వైఎస్సార్ సీపీ పోరాటం చేస్తుంది

ఇందులో భాగంగా ఈరోజు వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టాం, సోమవారం నాడు యువత ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తాం విద్యార్థులను పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారనే సమాచారంతోనే మేము పోలీస్ స్టేషన్ దగ్గరకు వచ్చాం,ప్రశ్నించే విద్యార్థుల గొంతు నొక్కాలని చూసే , కూటమి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ, నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంతా ఒక తాటిపైకి వచ్చి అండగా నిలిచి పోరాడుతాం

మేము పోలీస్ స్టేషన్ కు వస్తున్నామని తెలిసి పోలీసులు విద్యార్థి భాగం నాయకులను విడిచిపెట్టారు, పోలీస్ స్టేషన్ దగ్గర ఉండకుండా వెళ్లిపొమ్మని తెలిపారు

ఇది నారా వారి రాజ్యాంగం కాదు... అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది నిరసనలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించినప్పుడు, ప్రజలకు ఇబ్బంది కలిగినప్పుడు పోలీసులు జోక్యం చేసుకోవాలే తప్ప, శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే ఇలా అడ్డుకోవడం సరైన పద్ధతి కాదు పోలీస్ చర్యలను,

కూటమి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నాం, మమ్మల్ని బెదిరింపులకు భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తే సహించబోం 2025 డీఎస్సీలో అన్యాయం జరిగిన నిరుద్యోగుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగే వరకూ పోరాడుతాం, మీ అక్రమ కేసులకు, బెదిరింపులకు భయపడి వెనకడుగు వేసే ప్రసక్తేలేదు కూటమి ప్రభుత్వం డీఎస్సీ 2025 నిర్వహణలో అవకతవకలపై వెంటనే సిబిఐ విచారణ జరిపించి, వాస్తవాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేస్తున్నాం

# కావలి ఆర్టీసీ డిపో అభివృద్ధిపై ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రత్యేక ఫోకస్.!!

- కావలి ఆర్టీసీ డిపోలో పారిశుద్ధ్యం, ప్రయాణికుల సౌకర్యాలపై సమీక్ష
- ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి,ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ఆర్టీసీ ప్రాంగణాన్ని పరిశీలన
- పలువురు వద్ద అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి..

కావలి పెన్ పవర్ ( స్టాఫ్ రిపోర్టర్ ) మే:29 కావలి పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి వసతి,టాయిలెట్లు, డిపోలో అమ్ముతున్న వస్తువుల నాణ్యత తదితర అంశాలపై కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, డిపో మేనేజర్, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.ముందుగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి కలిసి డిపో ప్రాంగణాన్ని పరిశీలించి ప్రయాణికులకు అందుతున్న సదుపాయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యలు, అవసరాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కావలి పట్టణ నడిబొడ్డున ఉన్న ఆర్టీసీ డిపో ప్రజలకు ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే ఈ డిపో ద్వారా ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు సేవలు పొందుతున్నారని తెలిపారు. మహిళా శక్తి పథకం అమలులోకి వచ్చిన తర్వాత మహిళల ప్రయాణాలు గణనీయంగా పెరిగాయని, ఇప్పటివరకు సుమారు 65 లక్షల మంది ప్రయాణికులు ఈ డిపో ద్వారా రాకపోకలు సాగించారని వెల్లడించారు. ఈ సేవల ద్వారా ఆర్టీసీకి రూ.27 కోట్లకు పైగా ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో రోటరీ క్లబ్ సహకారంతో రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత ఆర్.ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రయాణికులకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం అభినందనీయమన్నారు.జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల రవాణా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువు మానేయకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థలో పలు సంస్కరణలు తీసుకువస్తున్నారని చెప్పారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, మౌలిక సదుపాయాలతో పాటు ఉచిత బస్సు పాసులు అందిస్తూ ఆర్టీసీ సేవలను విద్యార్థులకు చేరువ చేస్తున్నట్లు తెలిపారు.కావలి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఆర్టీసీ సేవలు విస్తరించాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త రూట్లు, కొత్త బస్సులు, అదనపు సదుపాయాలు తీసుకురావాలని అధికారులతో చర్చించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో డ్రైవర్లు, కండక్టర్లు, అధికారులు అంకితభావంతో పనిచేస్తున్నారని అభినందించారు.డిపోలో శానిటేషన్ సమస్యలు, తాగునీటి సమస్యలు,



టాయిలెట్ల నిర్వహణ వంటి అంశాలపై కూడా ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు.మున్సిపల్ అధికారులు సమన్వయంతో డిపో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఆర్టీసీ డిపోలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకోకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. వన్‌టౌన్ పోలీస్ సీఐ ఆధ్వర్యంలో ప్రతిరోజూ ప్రత్యేక బృందాలు రాత్రి 12 గంటల వరకు డిపో వద్ద గస్తీ నిర్వహిస్తున్నాయని చెప్పారు. ప్రయాణికులకు భద్రత కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ప్రజల సూచనలు, ప్రయాణికుల అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కావలి ఆర్టీసీ డిపో అభివృద్ధికి అవసరమైన బస్సులు, సిబ్బంది, ఇతర సౌకర్యాలు కల్పించేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనల మేరకు డిపోలో ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాత టాయిలెట్ల స్థానంలో కొత్త సదుపాయాలు ఏర్పాటు చేయడం, డిపోలో పరిశుభ్రత, పెయింటింగ్ తదితర అంశాలపై అధికారులు చర్యలు చేపడతారని చెప్పారు. ఎమ్మెల్యే సూచించిన అన్ని అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# బలహీనవర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ జక్కా వెంకయ్య







బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ మే 29. పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ జక్కా వెంకయ్య అని సిపిఎం పార్టీ నాయకులు అన్నారు . ఆయన 8 వర్ధంతి సందర్భంగా పురస్కరించుకొని శుక్రవారం నాడు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి ఆయన ఎనలేని కృషి చేశారు. ఆయనకు వ్యవసాయ కూలీలన్న, కార్మికుల అన్న ఎనలేని అభిమానం అన్నారు. ఆయన జిల్లాలో అనేక భూ పోరాటాలు చేసి వేలాది ఎకరాలు వ్యవసాయ కూలీలకు పంచిపెట్టారు. ఆయన భూస్వామి కుటుంబంలో పుట్టిన పేదల పక్షపాతి గానే జీవించారు. జిల్లాలో ఆయన ఆదర్శ కామ్రేడ్ సాధారణ జీవితం కొనసాగించారు. ఆయన పలు ప్రజా పోరాటాలు చేసి జైలు శిక్షలు అనుభవించారని తెలిపారు. జిల్లాలో నీటి పారుదల, వ్యవసాయ రంగలపై ఆయనకి అపార అనుభవం ఉందని తెలిపారు. జిల్లాలో నీరు పారుదల, వ్యవసాయ భూమిలో సాగుబడి అంశాలపై ఆయనకి పూర్తి అవగాహన ఉందని తెలిపారు. ఆయన సేవలను జిల్లా అధికారులు, నాయకులే గాక కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారులు ఉపయోగించుకుని జిల్లాలో సాగునీటి ఎద్దడి లేకుండా అనేక పర్యాయాలు పంటలు పండించారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పెనుబల్లి గ్రామంలో జిల్లా నాయకులు ముత్యాల గురునాథం ఉదయం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం అల్పాహారం విందు. మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. బుచ్చిరెడ్డిపాళెం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పట్టణ కార్యదర్శి పొతంశెట్టి శ్రీనివాసులు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు జొన్నలగడ్డ వెంకమ రాజు, చల్ల కొలుసు మల్లికార్జున, షేక్ జానీ బాషా , జొన్నవాడ రమణయ్య, పడాల సుబ్రహ్మణ్యం సిపిఎం పార్టీ, సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు. సిఐటియు ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బస్టాండ్ లో కామ్రేడ్ జక్కా వెంకయ్య చిత్రపటానికి సిఐటియు మండల కార్యదర్శి చల్ల కొలుసు మల్లికార్జున పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు.

# కావలి ఆర్టీసీ డిపోలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు ఉచిత మినరల్ ఆర్.ఓ ప్లాంట్ ప్రారంభం..

- ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం..
- స్వయంగా ఆర్.ఓ నీటిని తాగి నాణ్యతను ప్రశంసించిన ఎమ్మెల్యే..
- రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలను అభినందించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి
- ఆర్టీసీ డిపో పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..







కావలి పెన్ పవర్( స్టాఫ్ రిపోర్టర్ ) మే:29 కావలి పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు ఉచిత మినరల్ వాటర్ ఆర్.ఓ వాటర్ ప్లాంట్‌ను కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి తో కలిసి ఘనంగా ప్రారంభించారు.రిబ్బన్ కట్ చేసి ప్లాంట్‌ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే స్వయంగా ఆర్.ఓ నీటిని తాగి నీటి నాణ్యత అద్భుతంగా ఉందని ప్రశంసించారు. తరువాత అక్కడ ఉన్న ప్రయాణికులకు స్వచ్ఛమైన తాగునీటిని అందజేశారు.ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు వచ్చే కావలి ఆర్టీసీ డిపోలో స్వచ్ఛమైన తాగునీటి సదుపాయం ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ఆర్.ఓ ప్లాంట్ ద్వారా ప్రయాణికులకు ఆరోగ్యకరమైన తాగునీరు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు చేయాలనే ఉద్దేశంతో కావలి రోటరీ క్లబ్ ముందుకు రావడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా కావలి రోటరీ క్లబ్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, నీఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.కావలి పట్టణంలో ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలను రోటరీ క్లబ్ విజయవంతంగా నిర్వహిస్తోందని కొనియాడారు.

ప్రజా సేవలో స్వచ్ఛంద సంస్థల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు.అనంతరం ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చీరలను పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య సిబ్బంది సేవలు ఎంతో గొప్పవని పేర్కొన్నారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, రోటరీ క్లబ్ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు,మహిళలు, ప్రయాణికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లె వీక్షణ కార్యక్రమంలో భాగంగా సైదాపురం మండలం కొమ్మిపాడు గ్రామంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలిసి విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల





నెల్లూరు పెన్ పవర్ మే 29. మే 29 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గం సైదాపురం మండలం కొమ్మిపాడు గ్రామంలో శుక్రవారం ఉదయం నుంచి నెల్లూరు జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి కొమ్మిపాడు గ్రామంలో పర్యటించి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గ్రామ శివారులో ఉపాధి హామీ పనుల వద్దకు నేరుగా వెళ్లి పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో మమేకమై వారి అభ్యసన సామర్థ్యాలను స్వయంగా తెలుసుకున్న కలెక్టర్, ఎమ్మెల్యే రైతు సేవా కేంద్రంలో నిమ్మ రైతులతో సమావేశమైన కలెక్టర్, ఎమ్మెల్యే రామకృష్ణ గ్రామంలో పర్యటిస్తూ ప్రజలు తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ నెల్లూరు జిల్లా అధికారులతో కలిసి గ్రామసభ నిర్వహించిన కలెక్టర్, ఎమ్మెల్యే

# సర్వాయపాలెం ఉన్నత పాఠశాల--- బడిబాట ర్యాలీ మరియు ప్రతిజ్ఞ





కావలి పెన్ పవర్ మే 29.మే 29 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం ఈరోజు ఉదయం 9.00 గంటలకు కావలి మండలంలోని సర్వాయపాలెం జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు బడిఈడు పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది, గ్రామ ప్రజలు కలిసి "బడిబాట-- రా... బడి పిలుస్తుంది" అనే భారీ ర్యాలీ కార్యక్రమమును అత్యంత ఉత్సాహంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.....

ఎంతో అనుభవం, విద్యా నైపుణ్యాలు కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యా బోధన, విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాగులు, యూనిఫార్మ్స్, షూస్, బెల్ట్స్ అందించడమేకాక, మెనూ ప్రకారము పౌష్టికాహారంతో కూడిన రుచికరమైన మధ్యాహ్నం భోజన వసతి, డిజిటల్ క్లాసులు, లైబ్రరి, పాల్ ల్యాబ్, విశాలమైన ఆట స్థలము, ఆహ్లాదకరమైన వాతావరణము ఉంటుందని తెలియజేసినారు కావున రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్న మన జిల్లా ప్రజా పరిషత్తు సర్వాయపాలెం ఉన్నత పాఠశాల నందు మీ పిల్లలను చదివించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయండని పిలుపునిచ్చారు. తదుపరి బడిబాట ప్రతిజ్ఞతో కార్యక్రమం ముగిసినది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తోట. వెంకటేశ్వర్లు, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు జి. రాములు, ఆంగ్ల ఉపాధ్యాయులు సి.హెచ్. చెంచయ్య, తెలుగు ఉపాధ్యాయులు కె.వి రత్నం, జూనియర్ అసిస్టెంట్ అలహరి. సాయికుమార్, రికార్డ్ అసిస్టెంట్ ఇండ్ల. కిరణ్ కుమార్, సి ఆర్ పి బుజ్జయ్య, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయినులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉరుములు మెరుపులతో పెనుగాలుల బీభత్సం

ముద్దనూరు (కడప) : పెన్ పవర్ మే 29. గురువారం రాత్రి ఉరుములు, మెరుపులు భారీ ఈదురుగాలులతో కురిసిన వర్షం ధాటికి భారీ వృక్షాలు, కొమ్మలు నేలకొరిగాయి.వర్షం తక్కువ ఈదురు గాలులు ఎక్కువగా వీయడంతో మండల వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలు, చెట్లు,కొమ్మలు విరిగి పడ్డాయి. వందల ఏళ్ల నాటి చరిత్ర కలిగిన పెద్ద వేప చెట్లు సైతం కూలిపోయాయి. ఎన్నో ఏళ్లుగా ప్రయాణికులకు నీడను ఇస్తున్న వేప చెట్టు వేర్లతో సహా నేల కొరిగింది. ముద్దనూరు పాత బస్టాండ్ కూడలిలో, రైల్వే గేటు సమీపంలో, రైల్వే స్టేషన్ వెళ్లే దారిలో చెట్ల కొమ్మలు విరిగి రోడ్డుపై పడ్డాయి. స్థానిక ఎల్ ఎమ్ కాంపౌండ్, ప్రాథమిక పాఠశాలలో పదుల సంఖ్యలో చెట్లు, కొమ్మలు విరిగి రోడ్లపై విద్యుత్ తీగలపై పడడంతో తీగలు తెగి రోడ్డుపై పడ్డాయి. రాత్రి నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు అంధకారంలో అల్లాడిపోయారు. రోడ్డుపై అడ్డుగా పడిన చెట్లను కాలనీ వాసులు సాయంతో విద్యుత్ అధికారులు తొలగించారు. విద్యుత్ ఎఇ శ్రీనివాసులురెడ్డి



ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం చెట్లు తొలగించి, విరిగిన స్తంభాలను పునరుద్ధరించి, తీగలు మరమ్మతులు చేపట్టి కరెంట్ సరఫరా చేశారు.

# రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈడీ దాడులు

విస్సన్నపేట: పెన్ పవర్, మే, 29 కేరళ మాజీ సిపిఎం ముఖ్యమంత్రి కామ్రేడ్ విజయన్ పై రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగానే ఈడి దాడులు జరిగాయని సిపిఎం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈడి దాడులకు నిరసనగా గురువారం విస్సన్నపేట స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు మాట్లాడుతూ.. కేరళ మాజీ ముఖ్యమంత్రి పై ఈడీ దాడులు అంటే ప్రజాస్వామ్యం పై దాడులు చేయటమేనని అన్నారు.ఈ దేశంలో అన్నిటికంటే బాగా ప్రతిపక్షాలపై దాడులు చేయటమే కేంద్రం పనిగా పెట్టుకుందని మండిపడ్డారు12ఏళ్ల మోడీ ప్రభుత్వంలో వారికి అనుకూలంగా ఉన్న ఏ ఒక్క ఎమ్మెల్యే పై గానీ ఎంపీపై గాని ఒక్క ఈడీ దాడి కూడా జరగలేదని అన్నారు. ఇది కేవలం ప్రతిపక్ష పార్టీలో ఉన్న నాయకులు పై కక్ష సాధింపు చర్యల్లో భాగమేనని అన్నారు. కేరళలో గత వామపక్ష ప్రభుత్వం ఉన్నంతకాలం ఎక్కడా అవినీతి జరగలేదని, అలాంటి ప్రభుత్వంపై ఈడి దాడుల్ని సిపిఎం విస్సన్నపేట మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం విస్సన్నపేట పట్టణ కార్యదర్శి మేకల జ్ఞాన రత్నం, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఆడిమిల్లి కిషోర్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# క్లీన్ గోదావరి అడుగులు

**రాజమండ్రి, మే 29, పెన్ పవర్:** వచ్చే ఏడాది జూన్ లో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. పవిత్ర గోదావరి నదితోపాటు రాష్ట్రంలోని ప్రధాన నదులను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు అత్యున్నత స్థాయి 'ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో మంగళవారం రాత్రి ఈ ఆదేశాలు వెలువడ్డాయని చెబుతున్నారు. రాజమహేంద్రవరం పర్యటనలో గోదావరి కాలుష్యాన్ని ప్రత్యక్షంగా చూసిన ఉప ముఖ్యమంత్రి పవన్ చలించిపోయారు. ఏడాదిలో పుష్కరాలు జరుగుతుండగా, నదిలో కలుషిత జలాలు కలపకుండా ఆపలేకపోతున్నారని అధికారులపై డిప్యూటీ సీఎం సీరియస్ అయ్యారు. దీంతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు ఆదేశాలిచ్చారని చెబుతున్నారు. . రెండు రోజుల పాటు గోదావరి పరివాహక ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గోదావరి మధ్యలో ఉన్న నల్లా ఛానల్, ఆంధ్ర పేపర్ మిల్స్ పరిశ్రమల పరిసర ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. పరిశ్రమల నుంచి వస్తున్న ప్రమాదకర రసాయన వ్యర్థాలు, నగరంలోని మురుగునీటిని శుద్ధి చేయకుండా నేరుగా పవిత్ర గోదావరిలో కలపడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'పుష్కరాలకు వచ్చే కోట్లాది మంది భక్తులు తాము మురుగు నీటిలో స్నానం చేస్తున్నామనే భావనతో వెళ్లకూడదు. ప్రతి ఒక్కరికీ పవిత్రమైన, స్వచ్ఛమైన గోదావరి జలాల్లో స్నానం చేస్తున్నామనే అద్భుతమైన ఆధ్యాత్మిక అనుభూతి కలగాలి' అనే అభిప్రాయంతో నదీ కాలుష్యం నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గోదావరి నది దుస్థితిపై తీవ్రంగా చలించిపోయిన పవన్ కళ్యాణ్, రాజమండ్రిలోనే ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించి, తక్షణమే అంతర్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ అత్యున్నత స్థాయి కమిటీకి పర్యావరణ, అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చైర్మన్‌గా వ్యవహరించనుండగా, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. కమిటీలో ఇతర కీలక సభ్యులుగా పురపాలక పరిపాలన శాఖ కమిషనర్, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి కమిషనర్, పరిశ్రమలు, వ్యవసాయం, మత్స్య శాఖల కమిషనర్లు ఉంటారు. అదేవిధంగా రాష్ట్ర టూరిజం అథారిటీ సీఈఓ, దేవాదాయ శాఖ కమిషనర్, జలవనరుల శాఖ ఈఎన్‌సీ, గ్రామీణ నీటి సరఫరా ఈఎన్‌సీ, క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్స్ మిషన్ డైరెక్టర్ సభ్యులుగా ఉంటారు. గోదావరి పరివాహక జిల్లాలైన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కాకినాడ, కోనసీమ, పోలవరం జిల్లాల కలెక్టర్లు కూడా ఇందులో సభ్యులుగా వ్యవహరిస్తారు. సీనియర్ ఐఏఎస్ అధికారులతో ఏర్పాటైన ఈ టాస్క్ ఫోర్స్ తో గోదావరికి కొత్త కళ తీసుకురావాలని ఉప ముఖ్యమంత్రి పవన్
కృతనిశ్చయంతో ఉన్నారని అంటున్నారు. . ప్రతి 15 రోజులకు సమీక్ష ఇక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కఠినంగా వ్యవహరించేలా విధులను ఖరారు చేశారు. 15 రోజులకు ఒకసారి కమిటీ తప్పనిసరిగా సమావేశమై పనుల ప్రగతిని సమీక్షించాలని సూచించారు. గోదావరితో పాటు ఇతర నదుల్లోకి కాలుష్యం ఎక్కడెక్కడ నుంచి చేరుతుందో క్షేత్రస్థాయిలో గుర్తించాలని దిశానిర్దేశం చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సూచనల ప్రకారం మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు నదిలో కలవకుండా శాశ్వత పర్యావరణ రక్షణ చర్యలను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు స్వచ్ఛమైన, పవిత్రమైన నదీ జలాలను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన అడుగులు వేస్తోందని తాజా నిర్ణయాల ఆధారంగా విశ్లేషిస్తున్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## పెళ్లి సంబంధాల్లో కొత్త ట్రెండ్...




**హైదరాబాద్ పెన్ పవర్:** పెళ్లి చూపుల్లో అబ్బాయి జీతం, ఆస్తిపాస్తులు, జాతకాలు చూడటం పాత పద్ధతి. మొన్నటివరకు జాబ్ వెరిఫికేషన్, సిబిల్ స్కోర్, హెల్త్ చెకప్‌లు కూడా చూశారు. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది! కాబోయే అల్లుడికి డ్రైవింగ్ డిసిప్లిన్ ఉందా? కార్ లేదా బైక్ మీద ఏమైనా ట్రాఫిక్ చలానాలు ఉన్నాయా? అని కూడా ఆరా తీస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఇలాంటి ఒక వింత ఘటనే ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.

**పెళ్లికి ముందే 'చలానా' వెరిఫికేషన్:**
ఇటీవల ఒక తండ్రి, తన కూతురి కోసం వచ్చిన పెళ్లి సంబంధాన్ని ఖరారు చేసే ముందు ఒక వినూత్న ఆలోచన చేశాడు. అబ్బాయి గుణగణాలను తెలుసుకోవడానికి అతని కారు, బైక్ నంబర్లను తీసుకుని నేరుగా స్థానిక ట్రాఫిక్ సీఐ దగ్గరకు వెళ్లాడు. "మా అల్లుడిపై ఏమైనా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఓవర్ స్పీడ్ చలానాలు ఉన్నాయా?" అని వివరాలు అడిగి తెలుసుకున్నాడు.

**చలానాలు ఉంటే పిల్లనివ్వను:**
ఆ తండ్రి సీఐతో మాట్లాడుతూ.. "రోడ్డుపై ప్రయాణించేటప్పుడు మనిషికి ఎంత క్రమశిక్షణ, ఓపిక ఉందో అతని ట్రాఫిక్ రికార్డులను బట్టి తెలిసిపోతుంది. ఒకవేళ అబ్బాయి పేరు మీద విపరీతంగా చలానాలు, ర్యాష్ డ్రైవింగ్ కేసులు ఉంటే నా కూతురిని ఇచ్చి పెళ్లి చేయను" అని తెగేసి చెప్పాడు. ఇక తండ్రి తాపత్రయాన్ని చూసి ముగ్ధుడైన సీఐ, వెంటనే కంట్రోల్ రూమ్ ద్వారా రికార్డులను వెరిఫై చేయించారు.

**గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన పోలీస్:**
అదృష్టవశాత్తూ అబ్బాయి వాహనాలపై ఎలాంటి పెండింగ్ చలానాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు లేవని తేలింది. "మీ అల్లుడు చాలా పద్ధతి గలవాడు, నిశ్చింతగా పెళ్లి చేసుకోండి" అని సీఐ క్లీన్ చిట్ ఇవ్వడంతో ఆ తండ్రి హమ్మయ్య అనుకుంటూ ఊపిరి పీల్చుకున్నాడు. భార్య లేకపోయినా కూతురిని ఎంతో కష్టపడి ఇంజనీరింగ్ చదివించిన ఆ తండ్రి, కూతురి భద్రత కోసం ఇంతలా ఆలోచించడం అందరినీ ఆకట్టుకుంటోంది.

**అబ్బాయిలూ.. ఇకనైనా జాగ్రత్త:**
ఈ వార్త బయటకు రావడంతో సోషల్ మీడియాలో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. "ఇప్పటివరకు సిబిల్ స్కోర్, ఫైనాన్షియల్ డీటెయిల్స్ చూస్తేనే బాబోయ్ అనుకున్నాం.. ఇప్పుడు ట్రాఫిక్ చలానాలు కూడా చూస్తున్నారా!" అంటూ అబ్బాయిలు తలలు పట్టుకుంటున్నారు. ఇక బైక్ లేదా కార్లపై చలానాలు పెండింగ్‌లో ఉంచుకుంటే పెళ్లిళ్లు కావడం కష్టమేనని జోకులు పేలుస్తున్నారు.
కాలంతో పాటు పెళ్లి సంబంధాల వెరిఫికేషన్ స్టైల్ కూడా మారిపోతోంది. రోడ్డుపై బాధ్యతగా నడుచుకునేవాడే కుటుంబంలోనూ బాధ్యతగా ఉంటాడనే ఈ తండ్రి నమ్మకం చాలామందికి నచ్చింది. కాబట్టి పెళ్లి కావాల్సిన అబ్బాయిలు.. మీ జాతకాలతో పాటు మీ బండి నంబర్‌పై ఉన్న ఈ-చలానాలను కూడా ఒకసారి చెక్ చేసుకుని, క్లియర్ చేసుకోవడం చాలా మంచిది. ఇక ఇదే కాదు చూస్తూ ఉంటే ఇంకెన్ని వెరిఫికేషన్ పుట్టుకొస్తాయో చూడాలి అంటూ నెటిజన్స్ సరదాగా కామెంట్లు చేస్తున్నారు.

## 35 ఏళ్లలోపు మహిళల్లో సగం మందికి సె*క్స్ అనుభవమే లేదు!

**హైదరాబాద్ పెన్ పవర్:** సాంకేతికంగా, ఆర్థికంగా ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా దూసుకుపోతున్న జపాన్ సమాజంలో ఊహించని మార్పులు చోటుచేసుకుంటు న్నాయి. అక్కడి యువత ఆధునిక జీవనశైలికి అలవాటు పడి, వ్యక్తిగత బంధాలకు పూర్తిగా దూరమవుతోంది. తాజాగా జరిపిన ఒక సామాజిక సర్వేలో అత్యంత షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. 35 ఏళ్లలోపు వయసున్న అవివాహిత జపనీస్ మహిళల్లో దాదాపు 50 శాతం మందికి ఇప్పటివరకు ఎలాంటి లైంగిక అనుభవం లేదని ఈ సర్వే తేల్చింది. ప్రేమ, పెళ్లి, శృంగారం వంటి విషయాలపై కొత్త తరం ఆలోచనలు ఎంత వేగంగా మారిపోతున్నాయో చెప్పడానికి ఈ గణాంకాలే నిదర్శనం.

**యువతలో పెరుగుతున్న ఒంటరి జీవనం**
ఈ సర్వే ప్రకారం.. 18 నుంచి 34 ఏళ్ల మధ్య వయస్సు గల అవివాహిత మహిళల్లో సగానికి పైగా మంది సెలిక్స్‌కు దూరంగా జీవిస్తున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే కేవలం మహిళల్లోనే కాదు.. ఇదే వయసున్న పురుషుల్లో కూడా దాదాపు ఇలాంటి ధోరణే కనిపిస్తోందని నిపుణులు చెబుతున్నారు. భాగస్వామితో కలిసి జీవించడం కంటే ఒంటరిగా గడపడానికే ఈ తరం యువత ఎక్కువగా మొగ్గు చూపుతోంది.

**బంధాలకు దూరం కావడానికి ముఖ్య కారణాలు..**
సామాజిక శాస్త్రవేత్తల విశ్లేషణ ప్రకారం, జపనీస్ యువత బంధాలకు, పెళ్లిళ్లకు దూరం కావడానికి వెనుక బలమైన సామాజిక-ఆర్థిక కారణాలు ఉన్నాయి. జపాన్‌లో వర్క్ కల్చర్ చాలా కఠినంగా ఉంటుంది. కెరీర్, విద్యపైనే పూర్తి దృష్టి పెట్టడం వల్ల వ్యక్తిగత జీవితానికి సమయం దొరకడం లేదు. పెరుగుతున్న జీవన వ్యయం, ఆర్థిక భద్రత లేకపోవడం వల్ల కుటుంబ బాధ్యతలను మోయడానికి యువత భయపడుతోంది. సాంప్రదాయ వివాహ వ్యవస్థ నియమాలకు లోబడి ఉండటం కంటే.. తమ వ్యక్తిగత స్వేచ్ఛకు, లక్ష్యాలకే నేటి తరం ప్రాధాన్యత ఇస్తోంది. కొందరికి ప్రేమపై ఆసక్తి లేకపోతే.. మరికొందరికి తమ ఆలోచనలకు సరిపోయే సరైన భాగస్వామి దొరకకపోవడం కూడా ఒక కారణం.

**దేశ భవిష్యత్తుకు పెద్ద ముప్పు!**
జపాన్ ఇప్పటికే తగ్గుతున్న జననాల రేటు వేగంగా పెరుగుతున్న వృద్ధుల జనాభా వంటి తీవ్రమైన జనాభా సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఇప్పుడు యువతలో పెళ్లిళ్లు, శృంగారంపై ఆసక్తి తగ్గిపోవడం ఆ దేశ భవిష్యత్తును మరింత ప్రమాదంలోకి నెడుతోంది. కొత్త తరం పిల్లలు పుట్టకపోతే రాబోయే రోజుల్లో వర్కింగ్ పాపులేషన్ తగ్గిపోయి, దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ప్రభుత్వ ప్రయత్నాలు విఫలం**
యువతను పెళ్లిళ్లు, పిల్లల వైపు ప్రోత్సహించేందుకు జపాన్ ప్రభుత్వం భారీగా నగదు పారితోషికాలు, రాయితీలు వంటి పలు ప్రోత్సాహక పథకాలను అమలు చేస్తోంది. అయినప్పటికీ యువత ఆలోచనా విధానంలో మాత్రం ఆశించిన మార్పు రావడం లేదు. ఆధునికత పెరిగేకొద్దీ మనుషుల మధ్య బంధాలు, కుటుంబ వ్యవస్థ ఎంత బలహీనపడుతున్నాయో చెప్పడానికి ఆధునిక జపాన్ సమాజమే ఒక స్పష్టమైన ఉదాహరణ. సాంకేతికతతో ప్రపంచాన్ని శాసిస్తున్న దేశం, మానవ సంబంధాల విషయంలో మాత్రం ఒంటరితనంతో కొట్టుమిట్టాడుతోంది.

# మహానాడుకు దీటుగా వైసీపీ కార్యక్రమం



**గుంటూరు మే 29, పెన్ పవర్:**
తెలుగుదేశం పార్టీ హైబ్రిడ్ మహానాడు కొనసాగుతోంది. అయితే టిడిపి మహానాడు ను దెబ్బతీయాలని చూసారు జగన్మోహన్ రెడ్డి. మీడియా వాచ్ మొత్తం మహానాడు పై ఉంటుందని గ్రహించి.. అదేరోజు రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. తద్వారా మీడియా దృష్టి కొంతవరకు మరల్చవచ్చు అనేది జగన్మోహన్ రెడ్డి ఆలోచన. కానీ అది అంత సులువు కాదని తేలిపోయింది. ఎందుకంటే కేవలం అనుకూల మీడియా తప్ప.. మిగతా మీడియా దృష్టి అంతా మహానాడు పైనే ఉంచింది. గతానికి భిన్నంగా మహానాడు నిర్వహించడం... దానిని హైబ్రిడ్ అనే పేరు పెట్టడం ద్వారా.. అందరి దృష్టి అటువైపు వెళ్లేలా చేశారు చంద్రబాబు. జగన్మోహన్ రెడ్డి పనిగట్టుకుని టిడిపి మహానాడు నిర్వహించిన రోజే పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం వెనుక పక్కా ప్లాన్ ఉందన్నది ఇట్టే తెలిసిపోతోంది. కానీ దానిని చిత్తు చేశారు చంద్రబాబు. సాధారణంగా మహానాడు అంటేనే మిగతా రాజకీయ పక్షాలకు ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. నందమూరి తారక రామారావు ఈ క్షణం మహానాడు ప్రారంభించారో తెలియదు కానీ.. పార్టీ
అభివృద్ధితో పాటు రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా అక్కడ చర్చలు జరగడం.. సామాన్య కార్యకర్త నుంచి అధినేత వరకు అక్కడ కలుసుకోవడం.. యువతతో పాటు మహిళలకు ప్రత్యేక స్థానం ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పైగా అక్కడ ఆతిథ్యం, భోజన ఏర్పాట్లు అన్ని ప్రత్యేకమే. కానీ వాటిని పక్కన పెట్టి నిన్న హైబ్రిడ్ విధానంలో మహానాడు ఏర్పాటు చేశారు. దీంతో అందరి అంచనాలు హైబ్రిడ్ మహానాడు పై ఉండేవి. జాతీయ మీడియా సైతం ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. ఇటువంటి తరుణంలో జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశానికి ప్లాన్ చేసినట్లు తెలుస్తోందిఏదైనా ఒక పార్టీ భారీ కార్యక్రమం ఏర్పాటు చేసినప్పుడు ప్రత్యర్థి పార్టీ వాటి జోలికి పోదు. చాలా సైలెంట్ గా ఉండి గమనిస్తుంది. అయితే హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు పై భారీ హైప్ ఏర్పడింది. ఎలా నిర్వహిస్తారు అనే సందిగ్ధం అన్ని పార్టీల్లో ఉండేది. జాతీయ స్థాయిలో సైతం ఇది చర్చకు దారి తీసింది. కచ్చితంగా ఇది తెలుగుదేశం పార్టీకి జాతీయ స్థాయిలో సైతం మంచి పేరు తీసుకొస్తుందని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సైతం ఆకర్షిస్తుందని గ్రహించి జగన్మోహన్ రెడ్డి వైసీపీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఒకటి మీడియా ఒకే స్టాండ్ లో ఉండకుండా చూసుకోవడం.. ఇంకొకటి సొంత పార్టీ నేతల్లో అభద్రతాభావం రాకుండా చూసుకోవాలన్న ఉద్దేశంతోనే.. హైబ్రిడ్ మహానాడుకు ధీటుగా వైసిపి విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు అనేది పొలిటికల్ వర్గాల్లో వస్తున్న ఒక మాట. అందులో ఎంత నిజం ఉందో చూడాలి.

నేషనల్ లెవల్ లో హైప్
. మిగతా ప్రాంతీయ పార్టీలకు ఆదర్శంగా నిలుస్తోంది. ప్రాంతీయ ఆకాంక్షలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు ఏర్పాటు అవుతుంటాయి. అందులో కొన్ని మాత్రమే సక్సెస్ అవుతాయి. ఇటువంటి సక్సెస్ పార్టీల్లో తెలుగుదేశం ఒకటి. ఆ పార్టీకి విజయాలు కొత్త కావు. అపజయాలు కొత్త కావు. సంక్షోభాలు కొత్త కావు. ఎలాంటి పరిస్థితినైనా తట్టుకొని నిలబడగలిగిన పార్టీ తెలుగుదేశం. అయితే నిన్ననే ఒక సక్సెస్ సాధించింది. పశ్చిమ ఆసియా ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థ పై పడుతున్న తరుణంలో.. పొదుపు పాటించాలన్న ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుతో.. భౌతిక మహానాడు ను రద్దు చేశారు చంద్రబాబు. హైబ్రిడ్ విధానంలో ఏర్పాటు చేశారు. అయితే చెప్పేందుకు కాస్త వెరైటీగా ఉన్నా.. అది సాధ్యమేనా? అనే ప్రశ్న ఉత్పన్నం అయ్యింది. కానీ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు తెలుగుదేశం పార్టీ శ్రేణులు. క్రమశిక్షణతో హైబ్రిడ్ మహానాడు ను విజయవంతంగా పూర్తి చేశారు తొలిరోజు. రెండో రోజు కూడా ఉత్సాహ భరిత వాతావరణంలో కొనసాగుతోంది మహానాడు. దేశంలో మిగతా ప్రాంతీయ పార్టీలు సైతం తెలుగుదేశం పార్టీని అభినందించక తప్పదుపార్టీ కేంద్ర కార్యాలయంలో పరిమిత సంఖ్యలో ప్రతినిధులు హాజరయ్యారు. అది కూడా గతానికంటే భిన్నం. యువతతో పాటు మహిళలకు ప్రాధాన్యమిచ్చి.. వారిని వక్తల జాబితాలో చేర్పించి మాట్లాడించిన తీరు మాత్రం అభినందనీయం. మహానాడు ను చూస్తుంటే.. అక్కడి నాయకుల ప్రోత్సాహాన్ని చూస్తుంటే.. మరో నాలుగు దశాబ్దాల పాటు తెలుగుదేశం పార్టీకి నాయకత్వం లోటు లేనట్టే. అంతలా ప్రభావం చూపింది మహానాడు. ఎన్నో అనుమానాలను పటాపంచలు చేస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా 1800 క్లస్టర్లకు పైగా ఏర్పాటు చేసి.. లక్షలాదిమంది కార్యకర్తలతో మమేకమై మహానాడు నడిపించిన తీరు మాత్రం అద్భుతమే.ఈ హైబ్రిడ్ మహానాడులో మరో ప్రత్యేకత ఉంది. అదే మహిళలకు 33% రిజర్వేషన్ల ప్రకటన. మహానాడు అంతా ఒక ఎత్తు.. ఆ ప్రకటన మరో ఎత్తు అన్నట్టు ఉంది. పార్లమెంటులో బిల్లుతో సంబంధం లేకుండా.. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో 33 శాతం మంది మహిళలకు టికెట్లు ఇస్తామని లోకేష్ చేసిన ప్రకటన మహిళా లోకాన్ని ఆకట్టుకుంది. మహిళా థీమ్ తో సాగిన ఈ మహానాడు.. అదే తీరుతో కొనసాగింది. తెలుగుదేశం పార్టీ ఇక మహిళలదే అన్నట్టు పరిస్థితి ఉంది. యువతకు సైతం ప్రాధాన్యం ఇచ్చారు. మహానాడులో హాజరైన ప్రతి ఒక్కరు నాలుగు పదుల వయసులోని వారు కావడం గుర్తించాల్సిన అంశం. టిడిపి నాయకత్వం ఏ ఆలోచనతో ఈ హైబ్రిడ్ మహానాడు ను ఏర్పాటు చేసిందో.. ఆ టార్గెట్ ను చాలా సులువుగా అందుకుంది.

# కిం కర్తవ్యం... జగన్ ఆలోచన



**విజయవాడ, మే 29, పెన్ పవర్:**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో ప్రస్తుతం అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నియమించిన ఇంచార్జిల పనితీరుపై పార్టీ లోపలే చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. మొత్తం 175 నియోజకవర్గాలకు ఇంచార్జిలనునియమించినప్పటికీ, అందులో చాలామంది యాక్టివ్‌గా పని చేయడం లేదనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. ముఖ్యంగా స్థానిక స్థాయిలో క్యాడర్‌తో మమేకం కావడం లేదని, ప్రజల్లో కనిపించే
కార్యక్రమాలు కూడా తగ్గిపోయాయని విమర్శలు వస్తున్నాయి.2024 ఎన్నికల ఫలితాల తర్వాత చాలా మంది నాయకులు కొంత నెమ్మదించినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా సార్వత్రికఎన్నికలకు సమయం ఉండటంతో అప్పటి వరకు వేచి చూద్దామనే ఆలోచనలో కొందరు ఉన్నారని ప్రచారం సాగుతోంది. అయితే పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ఈ ధోరణిపై అసంతృప్తిగాఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను పార్టీకి కీలక పరీక్షగా ఆయన చూస్తున్నారని అంటున్నారు.స్థానిక ఎన్నికల్లో అధికార కూటమికే ఎక్కువ ప్రభావంఉంటుందని భావిస్తూ కొందరు వైసీపీ నేతలు పోరాటానికి పెద్దగా ఆసక్తి చూపడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ , జనసేన భారతీయ జనతా పార్టీ కలిసి అధికారంలోఉండటంతో కూటమికి బలం ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారట. ఈ కారణంగా అనవసరంగా ఫీల్డ్‌లోకి దిగి ఇబ్బందులు ఎందుకు తెచ్చుకోవాలనే లెక్కల్లో కొందరు ఇంచార్జిలు ఉన్నారని పార్టీ వర్గాల్లో
చర్చ సాగుతోంది.అయితే జగన్ మాత్రం స్థానిక ఎన్నికలను చాలా సీరియస్‌గా తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఏ నియోజకవర్గంలోనూ ఏకగ్రీవాలు జరగకుండా చూడాలని, ప్రతి చోట పార్టీజెండా ఎగరాలని ఆయన పార్టీ నేతలకు సూచించినట్లు సమాచారం. ముఖ్యంగా ఏదైనా చోట ప్రత్యర్థి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైతే దానికి సంబంధిత ఇంచార్జినే బాధ్యుడిగా పరిగణిస్తానని జగన్
హెచ్చరించినట్లు తెలుస్తోంది.స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు పూర్తి స్థాయిలో సహకరించాలని కూడా ఆయన సూచించారట. ఈరోజు స్థానిక స్థాయిలో బలపడితేనే రేపటి సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకిప్రయోజనం ఉంటుందని జగన్ భావిస్తున్నారని చెబుతున్నారు. దీంతో ఇంతకాలం నిశ్శబ్దంగా ఉన్న ఇంచార్జిలు ఇప్పుడు ఒక్కసారిగా అలర్ట్ అవుతున్న పరిస్థితి కనిపిస్తోంది.మరోవైపు స్థానిక ఎన్నికల్లో పార్టీ
ప్రదర్శన బలహీనంగా ఉన్నా లేదా కొన్ని చోట్ల ఏకగ్రీవాలు ఎక్కువగా జరిగినా అది నేరుగా ఇంచార్జిల భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. పార్టీని సమర్థంగాముందుకు నడిపే సామర్థ్యం లేదని భావిస్తే కొత్త నాయకత్వానికి అవకాశం ఇవ్వొచ్చనే చర్చ కూడా సాగుతోంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు వైసీపీ ఇంచార్జిలకు పెద్ద పరీక్షగా మారనున్నాయి. జగన్ పెట్టిన ఈ టెస్ట్‌లో ఎవరు సక్సెస్ అవుతారు, ఎవరు వెనుకబడతారు అన్నది వచ్చే నెలల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## గెలిపించలేని సెంచరీ కంటే.. జట్టును గెలిపించే 80 పరుగులే నాకు ఎక్కువ: వైభవ్

- జట్టు గెలుపు ముందు వ్యక్తిగత రికార్డులు దిగదుడుపేనన్న వైభవ్ సూర్యవంశీ
- చిన్నప్పటి నుంచి తన తండ్రి నేర్పిన క్రమశిక్షణే దీనికి కారణమని వెల్లడి
- గెలిపించలేని సెంచరీ కన్నా, గెలిపించే 80 పరుగులే విలువైనవని వ్యాఖ్య
- అండర్-19 ప్రపంచకప్ గెలిచిన మరుసటి రోజే ప్రాక్టీస్ ప్రారంభించానని వెల్లడి
- ఐపీఎల్ ట్రోఫీ గెలిస్తే సపోర్ట్ స్టాఫ్, అభిమానులకు అంకితమిస్తానని ప్రకటన





**హైదరాబాద్ పెన్ పవర్:** రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో పాటు పరిణతితో కూడిన మాటలతోనూ ఆకట్టుకుంటున్నాడు. వ్యక్తిగత మైలురాళ్ల కంటే జట్టు విజయానికే తాను అధిక ప్రాధాన్యత ఇస్తానని, ఈ స్ఫూర్తి తనకు తన తండ్రి నుంచి వచ్చిందని స్పష్టం చేశాడు. జియో హాట్‌స్టార్‌తో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు."చిన్నప్పటి నుంచి మా నాన్న ఒకే మాట చెప్పేవారు. నువ్వు సెంచరీ, డబుల్ సెంచరీ, ట్రిపుల్ సెంచరీ చేసినా.. ఆ పరుగుల వల్ల జట్టు గెలవకపోతే అవి వ్యర్థం. అవి నీ వ్యక్తిగత రికార్డులకు పనికొస్తాయి తప్ప జట్టుకు ఎలాంటి ప్రయోజనం ఉండదని చెప్పేవారు. అందుకే, గెలిపించలేని సెంచరీ కంటే, జట్టును గెలిపించే 80 పరుగులే నాకు ఎక్కువ విలువైనవి" అని వైభవ్ వివరించాడు. ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై మూడు పరుగుల తేడాతో సెంచరీ చేజారినప్పటికీ, తన దృక్పథం మారలేదని తెలిపాడు.

2026 అండర్-19 ప్రపంచకప్ గెలిచిన మరుసటి రోజే ప్రాక్టీస్‌కు హాజరవడం వెనుక ఉన్న క్రమశిక్షణ గురించి వివరిస్తూ.. ఇదంతా తన తండ్రి చలవేనని చెప్పాడు. "ఒక్క రోజు ప్రాక్టీస్ చేయకపోయినా నా జీవితం నెమ్మదించినట్లు అనిపిస్తుంది. ప్రపంచకప్ ముగిసిన వెంటనే ఐపీఎల్ రాబోతోంది. వన్డే ఫార్మాట్ నుంచి టీ20 ఫార్మాట్‌కు మారాల్సి ఉన్నందున, నా గేమ్‌పై దృష్టి పెట్టడానికి వెంటనే ప్రాక్టీస్ అవసరమని భావించాను" అని తెలిపాడు.జట్టు టోర్నీలో ఎంత ముందుకు వెళితే.. తనకు కూడా సెంచరీలు, రికార్డులు సృష్టించే అవకాశాలు అన్ని ఎక్కువగా వస్తాయని వైభవ్ అభిప్రాయపడ్డాడు. రాజస్థాన్ రాయల్స్ సపోర్ట్ స్టాఫ్ పాత్రను కొనియాడాడు. ఒకవేళ తాము ట్రోఫీ గెలిస్తే, ఆ విజయాన్ని తమ కోచ్‌లు, ఫిజియోలు, ట్రైనర్లతో పాటు ఆర్ఆర్ అభిమానులకు అంకితమిస్తానని ప్రకటించాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో వైభవ్ అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. 15 ఇన్నింగ్స్‌లలో 242.86 స్ట్రైక్ రేట్‌తో విధ్వంసకర బ్యాటింగ్ చేస్తూ 680 పరుగులు సాధించి ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో 65 సిక్సర్లు బాదిన వైభవ్, ఒక ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు, 200కు పైగా స్ట్రైక్ రేట్‌తో 600కు పైగా పరుగులు చేసిన తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు.

# ఆ మ్యాచ్ అనంతరం సన్‌రైజర్స్ యజమాని కావ్య మారన్ కంటతడి పెట్టారా?

- ఫ్యాక్ట్ చెక్‌లో ఎడిట్ చేసిన ఫొటోలు, వీడియోలని తేలిన వైనం
- కావ్య మారన్ కంటతడి పెడుతుంటే ఇషాన్, ముత్తయ్య ఓదారుస్తున్నట్లు ఫొటోలు వైరల్
- ఏఐ ద్వారా వీడియోలను రూపొందించిన నెటిజన్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో భాగంగా రెండురోజుల క్రితం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో సన్ రైజర్స్ హైదరాబాద్ ఓడిపోయింది. దీంతో ఐపీఎల్ నుంచి నిష్క్రమించింది. ఈ సమయంలో సన్ రైజర్స్ యజమాని కావ్య మారన్ కన్నీరు పెట్టుకున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఫ్యాక్ట్ చెక్ చేస్తే, ఆమె కన్నీరు పెట్టుకున్న వీడియోలు ఎడిట్ చేసినవని వెల్లడైంది.ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించిన 244 పరుగుల లక్ష్యాన్ని సన్ రైజర్స్ ఛేదించలేక, 196 పరుగులకే కుప్పకూలింది. దీంతో కావ్య మారన్ భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్నట్లు ఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి.మ్యాచ్ అనంతరం సన్ రైజర్స్ ఆటగాళ్లు ఇషాన్ కిషన్, కోచ్ ముత్తయ్య మురళీధరన్‌తో కావ్య మారన్ మాట్లాడుతూ ఉన్న ఫొటోలను ఎడిట్ చేసి, సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టు చేశారు. కొంతమంది కృత్రిమ మేధ (ఏఐ)ని ద్వారా ఏడుస్తున్నట్లుగా వీడియోలను రూపొందించారు. ఆమె ఏడుస్తుంటే ముత్తయ్య, ఇషాన్ ఓదారుస్తున్నట్లు వీడియోలో ఉంది.

## IPL 2026 ఫైనల్‌కి ముందు చిక్కుల్లో కోహ్లీ.. ఇకపై ఈ గ్లాసెస్ పెట్టుకుంటే కఠిన చర్యలు !



**హైదరాబాద్ పెన్ పవర్:** ఒకవైపు ఐపీఎల్ 2026 సీజన్ ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో తలపడే రెండో జట్టు ఏదో తేలిపోయే క్వాలిఫైయర్ 2 మ్యాచ్ కోసం ఫ్యాన్స్ అంతా ఎంతో ఉత్కంఠగా వెయిట్ చేస్తున్నారు. కరెక్ట్‌గా ఇలాంటి టైమ్‌లోనే బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియాఒక సెన్సేషనల్ రూల్‌ను తీసుకొచ్చింది. ఐపీఎల్ మ్యాచ్‌లు జరిగే పరిమిత ప్రాంతాల్లో ఆడియో, వీడియో రికార్డింగ్ ఫీచర్స్ ఉన్న స్మార్ట్ గ్లాసెస్ వాడకంపై బీసీసీఐ కంప్లీట్ బ్యాన్ విధించింది.

**హాట్ టాఫిక్ గా బీసీసీఐ నిర్ణయం:**
బీసీసీఐ యాంటీ కరప్షన్ అండ్ సెక్యూరిటీ యూనిట్ తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు క్రికెట్ సర్కిల్స్‌లో "హాట్ టాపిక్"గా మారింది. ఈ కొత్త రూల్ వల్ల ఆర్‌సీబీ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో పాటు రిషభ్ పంత్ వంటి టాప్ ప్లేయర్స్ కోట్ల రూపాయల బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ కోల్పోయే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది.

**కోహ్లీ యాడ్ చేయడం వల్లే ఈ నిర్ణయమా?:**
ప్రస్తుతం ఐపీఎల్ లైవ్ బ్రాడ్‌కాస్టింగ్‌లో విరాట్ కోహ్లీ యాక్ట్ చేసిన ' స్మార్ట్ గ్లాసెస్ యాడ్స్ విపరీతంగా ప్లే అవుతున్నాయి. ఈ అడ్వర్టైజ్‌మెంట్‌లో కోహ్లీ ఆ గ్లాసెస్ పెట్టుకుని ప్రాక్టీస్ చేస్తూ, మెటా ఏఐ ని క్వశ్చన్స్ అడుగుతూ కనిపిస్తాడు. ఈ స్మార్ట్ గ్లాసెస్ ద్వారా లైవ్ స్ట్రీమింగ్, మెసేజింగ్, వీడియో రికార్డింగ్ ఈజీగా చేయొచ్చు.

**ఈ గ్యాడ్జెట్స్‌తో మ్యాచ్ ఫిక్సింగ్:**
ఇలాంటి హైటెక్ గ్యాడ్జెట్స్ వల్ల మ్యాచ్ ఫిక్సింగ్, లైవ్ ఇన్ఫర్మేషన్ లీక్ అయ్యే ప్రమాదం ఉందని భావించిన బీసీసీఐ ఏసీఎస్‌యూ.. ప్లేయర్స్, సపోర్ట్ స్టాఫ్, మ్యాచ్ అఫీషియల్స్ ఎవరూ కూడా వీటిని గ్రౌండ్‌లోకి లేదా డ్రెస్సింగ్ రూమ్‌లోకి తీసుకురాకూడదని ఆర్డర్స్ పాస్ చేసింది. ఈ బ్యాన్ ఎఫెక్ట్ వల్ల 'ఘుఎశ్రీవఎ' బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న విరాట్ కోహ్లీ సదరు కంపెనీతో ఉన్న కోట్ల రూపాయల స్పాన్సర్‌షిప్ డీల్‌ను కోల్పోయే ప్రమాదం ఏర్పడింది.

**రిషభ్ పంత్‌కూ తప్పని తిప్పలు!**
2025 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఇండియా గెలిచినప్పుడు రిషభ్ పంత్ ఈ గ్లాసెస్ పెట్టుకుని సెలబ్రేషన్స్ వీడియోలు రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పెట్టగా అవి తెగ వైరల్ అయ్యాయి. ఆ తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ ప్రాక్టీస్ సెషన్‌లోనూ ఈ స్మార్ట్ గ్లాసెస్ వేసుకుని వీడియోలు షూట్ చేశాడు. దీంతో ఇప్పుడు ఐపీఎల్ 2026 లో పెట్టిన ఈ రూల్, త్వరలోనే ఇంటర్నేషనల్ క్రికెట్‌లోనూ అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. అదే జరిగితే పంత్ లాంటి ఆటగాళ్లు తమ పర్సనల్ షూటింగ్స్ కోసం వీటిని వాడటం కుదరదు.

**బీసీసీఐ రూల్ వెనుక అసలు రీజన్ ఇదే:**
క్రికెట్‌లో అవినీతిని, బెట్టింగ్ నెట్‌వర్క్‌ను అరికట్టడానికి బీసీసీఐ ఎప్పుడూ అలర్ట్‌గా ఉంటుంది. డ్రెస్సింగ్ రూమ్‌లోకి మొబైల్ ఫోన్లు ఎలాగైతే అలౌ చేయరో, అలాగే కెమెరా, మైక్, ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉన్న ఈ స్మార్ట్ గ్లాసెస్‌ను కూడా నిషేధించడం భద్రతా పరంగా అవసరమని బోర్డు భావించింది. ప్లేయర్స్ బ్రాండ్స్ ద్వారా కోట్లు సంపాదించుకున్నా.. ఆట యొక్క పారదర్శకత విషయానికొస్తే బీసీసీఐ "నో కాంప్రమైజ్" అని ఈ నిర్ణయంతో మరోసారి ప్రూవ్ చేసింది.



కాజల్ అగర్వాల్
పింక్ అవుట్‌ఫిట్
లుక్
ఇన్‌స్టాగ్రామ్‌లో
వైరల్‌గా
మారింది

# తక్కువ టైంలో షూట్ .. బాక్సాఫీస్‌లో బ్లాక్‌బస్టర్ హిట్ మూవీస్!




ఒక సినిమా తీయాలంటే నెలలు, ఒక్కోసారి ఏళ్ల తరబడి టైం పడుతుంది. కానీ టాలీవుడ్‌లో కొన్ని సినిమాలు మాత్రం చాలా తక్కువ రోజుల్లో, మరికొన్ని కేవలం గంటల వ్యవధిలోనే షూటింగ్ పూర్తి చేసుకుని బాక్సాఫీస్ దగ్గర వండర్స్ క్రియేట్ చేశాయి. తక్కువ బడ్జెట్‌లో, తక్కువ సమయంలో తెరకెక్కి... బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించిన ఆ క్రేజీ సినిమాలు ఏవో, వాటి వెనుక ఉన్న ఆసక్తికర కథలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**29 రోజుల్లోనే చిరంజీవి రికార్డు:**
మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ మైలురాయి 'ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య' మూవీ. ఇక కోడి రామకృష్ణ డైరెక్షన్ లో 1980లో వచ్చిన ఈ బ్లాక్ బస్టర్ సినిమా షూటింగ్‌ను కేవలం 29 రోజుల్లోనే పూర్తి చేసేశారు. అప్పట్లో ఇదొక పెద్ద రికార్డుగా నిలిచింది.

**కల్ట్ క్లాసిక్ 'పెళ్లి చూపులు':**
విజయ్ దేవరకొండ, రీతూ వర్మ జంటగా తరుణ్ భాస్కర్ డైరెక్షన్‌లో వచ్చిన 'పెళ్లి చూపులు' సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో మనందరికీ తెలుసు. ఇక ఈ కల్ట్ క్లాసిక్ మూవీని చాలా తక్కువ బడ్జెట్‌తో, కేవలం 25 నుంచి 30 రోజుల్లోనే చకచకా షూట్ చేసి థియేటర్లలోకి తెచ్చారు.అప్పట్లో యూత్‌కు ఈ సినిమా తెగ నచ్చేసింది.

**40 రోజుల్లో 'స్వామి రారా':**
ఇక నిఖిల్ సిద్ధార్థ్, స్వాతి కాంబినేషన్‌లో వచ్చిన క్రైమ్ కామెడీ ఫిల్మ్ 'స్వామి రారా'. సుధీర్ వర్మను టాలెంటెడ్ డైరెక్టర్‌గా నిలబెట్టిన ఈ సినిమాను కేవలం 40 రోజుల్లోనే కంప్లీట్ చేశారు. ఇక థియేటర్లలో ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది.

**సింగిల్ షెడ్యూల్‌లో నాగార్జున 'గగనం':**
ఇక కింగ్ నాగార్జున హీరోగా, రాధామోహన్ డైరెక్షన్‌లో వచ్చిన ఎయిర్ హైజాక్ డ్రామా 'గగనం'. ఈ సినిమాను ఎలాంటి కమర్షియల్ హంగులు లేకుండా, చాలా తక్కువ రోజుల్లోనే దాదాపు 35 రోజుల్లో సింగిల్ షెడ్యూల్‌లోనే కంప్లీట్ చేశారు. ఇక విమర్శకుల నుంచి కూడా ఈ సినిమాకు భారీ ప్రశంసలు దక్కాయి.

**కేవలం 11 గంటల్లోనే సినిమా:**
ఇక పి.సి. ఆదిత్య దర్శకత్వంలో 2011లో వచ్చిన '11 అవర్స్' అనే తెలుగు చిత్రం ఒక పెద్ద ప్రయోగం. ఈ సినిమా షూటింగ్‌ను ఏకంగా 11 గంటల్లోనే ఫినిష్ చేసి 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించుకున్నారు.

**సింగిల్ షాట్‌లో హన్సిక '105 మినిట్స్':**
హన్సిక మోత్వాని ఒకే ఒక్క క్యారెక్టర్‌గా నటించిన సరికొత్త సైకలాజికల్ థ్రిల్లర్ '105 మినిట్స్' మూవీ. ఇక రాజు దుస్సా తీసిన ఈ సినిమాను ఒక్క కట్ కూడా లేకుండా సింగిల్ షాట్‌లో రికార్డు స్థాయిలో చాలా తక్కువ టైంలోనే షూట్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. సినిమా హిట్ అవ్వడానికి వందల రోజులు షూటింగ్ చేయాల్సిన అవసరం లేదు, మంచి కంటెంట్ ఉంటే చాలని ఈ సినిమాలు నిరూపించాయి. ఇక తక్కువ టైంలోనే అద్భుతాలు సృష్టించిన ఈ చిత్రాలు ఎందరో కొత్త దర్శకులకు, నిర్మాతలకు ఎప్పటికీ ఒక పెద్ద ఇన్‌స్పిరేషన్.



శ్రద్ధా దాస్ పూల
చీరలో కలకాలం
అందం మరియు
ఆకర్షణతో
అబ్బురపరిచింది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com